తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
12 మార్చి 2024
సంపుటి : 01
సంచిక : 284
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## అభివృద్ధికి నిదర్శనం పులివెందుల

-రూ.861.84 కోట్లతో అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలు
-ప్రారంభోత్సవం చేసిన ముఖ్యమంత్రి జగన్



తరంగాలు-పులివెందుల,

అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా తీర్చిదిద్దిన పులివెందుల పట్టణం రాష్ట్రానికే ఆదర్శనీయం.. అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై జనం ముందు సగర్వంగా పేర్కొన్నారు. ఒక్క రోజు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన జగన్ మోహన్ రెడ్డి.. సోమవారం పులివెందుల పట్టణ, నియోజకవర్గ పరిధిలో రూ. 861.84 కోట్లతో అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేసిన పలు నిర్మాణాల వివరాలు..ఇలావున్నాయి. రూ. 500 కోట్ల నాబార్డ్, ఆర్.ఐ.డి.ఎఫ్-37 నిధులు వెచ్చించి.. అధునాతన వసతులతో నూతనంగా నిర్మనించిన డా. వైఎస్ఆర్ గవర్నమెంట్ మెడికల్ కళాశాల, గవర్నమెంట్ జెనరల్ హాస్పిటల్ జిజిహెచ్) భవనాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఇందులో ప్రతి ఏడాది 150 మంది వైద్య విద్యార్థుల అడ్మిషన్ తో మొత్తం 750 మంది విద్యార్థులు, 627 పడకల కేపాసిటీతో టీచింగ్ హాస్పిటల్, మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేయడం -మిగతా 2 లో




# బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒక్కటే

- 14 ఎంపీ సీట్లు గెలుస్తాం..
- కాంగ్రెస్ ఓడించాలని భ్రమలు పడుతున్నాయి
- ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నాయి
- మణుగూరు ప్రజాదీవెన సభలో సీఎం రేవంత్ రెడ్డి



తరంగాలు-హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేసింది. మహబూబ్ నగర్ లో తొలి సభ నిర్వహించి ఎన్నికల సమర శంఖారాన్ని పూరించింది. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ప్రజాదీవెన సభ నిర్వహించింది. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్, బీజేపీలపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ రెండు పార్టీలు ఒక్కటేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి కాంగ్రెస్ ను లక్ష్యంగా చేసుకున్నాయని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడించాలని భ్రమలు పడుతున్నాయని విమర్శించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ ఆరోపించారు. మణుగూరు -మిగతా 2 లో



## నేటి నుంచే రంజాన్ ఉపవాస దీక్షలు

తరంగాలు-హైదరాబాద్ : ఈసారి సౌదీ అరేబియాలో మార్చి 10వ తేదీన ఆదివారం సాయంత్రం నెలవంక దర్శనం ఇచ్చింది. దీంతో 11వ తేదీ సోమవారం నుంచి అక్కడ చంద్రుడు దర్శనమివ్వనున్నాడు. భారతదేశం, పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాల్లో మరుసటిరోజున చంద్రుడు దర్శనమిస్తాడు. అందుకే సౌదీ తర్వాతి రోజు -మిగతా 6 లో



## భట్టిని కింద కూర్చోబెట్టారు

-దళితజాతికి తీరని అవమానం
-మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శలు

హైదరాబాద్,మార్చి11: యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి సాక్షిగా డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అవమానం జరిగిందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... -మిగతా 6 లో

# దేశ సాంకేతిక విప్లవంలో మహిళలే కీలకం

- మరింత విస్తరించనున్న డ్రోన్ సాంకేతికత
- సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో మోడీ
- మరోమారు తమదే అధికారమని ధీమా



తరంగాలు- న్యూఢిల్లీ,

భారత్‌లో సాంకేతిక విప్లవాన్ని మహిళలే ముందుండి నడిపిస్తారని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన దిల్లీలో జరిగిన సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 21వ శతాబ్దంలో మహిళలు ఐటీ, స్పేస్, సైన్స్ రంగాల్లో ఎలా పేరు తెచ్చుకొంటున్నారో చూస్తున్నాం. ప్రపంచంలోనే కమర్షియల్ విమానాలను నడిపే మహిళా పైలట్ల సంఖ్య భారత్‌లోనే అత్యధికం. రానున్న రోజుల్లో దేశంలో డ్రోన్ సాంకేతికత మరింత విస్తరించనుంది. అసంఖ్యాక అవకాశాలు 'నమో డ్రోన్ దీదీ'లకు లభించనున్నాయి. గత పదేళ్లలో దేశంలోని స్వయం సహాయక బృందాల విస్తరణ అనేది ఓ పరిశోధించదగిన -మిగతా 2 లో



## బ్రిటన్ యువరాణి ఫొటో విడుదల

న్యూఢిల్లీ,
బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ గత జనవరి నుంచి అదృశ్యమయ్యారు. కడుపులో ఆమెకు శస్త్ర చికిత్స జరిగిందని వాదనలు వినపడ్డాయి. అప్పటి నుంచి ఆమె అధికారికంగా ఎక్కడా కనిపించలేదు. దీంతో సోషల్ మీడియాలో రకరకాలైన వాదనలు పుట్టుకొచ్చాయి. సీరియస్‌గా ఉందని కొందరు.. ఇంకేదో అయిందని మరికొందరు పుకార్లు సృష్టించారు. అయినా కూడా ఇప్పటి వరకు రాజకుటుంబం ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. తాజాగా రాజకుటుంబం నుంచి కేట్ మిడిల్టన్‌కు సంబంధించిన ఫొటోను విడుదల చేసింది. అయినా దీనిపైన కూడా -మిగతా 6 లో

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

-పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్ దంపతులు
-మంత్రులు భట్టి, ఉత్తమ్ తదితరుల రాక
-తీర్థప్రసాదాలు ఇచ్చి, ఆశీర్వాదం చేసిన పండితులు



తరంగాలు-యాదగిరిగుట్ట,

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు వేడుకలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఆయనతోపాటు మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు పూజల్లో పాల్గొన్నారు. తొలిసారిగా సీఎం హోదాలో యాదగిరిగుట్టకు వచ్చిన రేవంత్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు పూజలో పాల్గొన్న రేవంత్ రెడ్డి సతీసమేతంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితుల వేదాశీర్వచాలు తీసుకున్నారు. వారికి వేద పండితులు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన తొలి రోజు వేడుకలో సీఎం రేవత్‌తోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కొండా సురేఖ, కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ పూజల్లో పాల్గొన్నారు. యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహ స్వామివారి -మిగతా 2 లో

# వేడెక్కిన తెలంగాణ రాజకీయం



- నేడు మూడు పార్టీల ప్రచారహోరు
- కరీంనగర్‌లో కెసిఆర్ కదనభేరీ
- పరేడ్‌గ్రౌండ్స్‌లో కాంగ్రెస్ నారీశక్తి
- ఎల్బీ స్టేడియంలోఓ అమిత్‌షా సమావేశం

తరంగాలు-హైదరాబాద్

తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. కాంగ్రెస్÷-లోకి చేరికలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్, బిజెపిల్లోకి చేరికలు ఊపందుకున్నాయి. తాజా రాజకీయాలాతో బిఆర్ఎస్ దిక్కుతోచని స్థితికి వెళ్లింది. అధికారం కోల్పోవడంతో బిఆర్ఎస్ నుంచి నేతలంతా వెళ్లిపోతున్నారు. మరోవైపు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ సభలతో రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. 12వ తేదీ ఈ మూడు పార్టీలు ముఖ్య కార్యక్రమాలను ప్రకటించాయి. తెలంగాణ పాలిటిక్స్‌లో 12వ తేదీ బిగ్ డే కానుంది. మార్చి 12 తెలంగాణలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. ఒకేరోజు రంగంలోకి అమిత్ షా, రేవంత్ రెడ్డి , కేసీఆర్ దిగనున్నారు. మంగళవారం కాంగ్రెస్ , బీజేపీ , బీఆర్ఎస్ పోటా -మిగతా 2 లో

# ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడించాల్సిందే

-నేడే ఇసికి అందచేయాలని ఎస్.బి.ఐ.కి సుప్రీం ఆదేశాలు



తరంగాలు-న్యూఢిల్లీ,

ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడికి భారతీయ స్టేట్ బ్యాంకు ఎస్‌బీఐకి అదనపు గడువు ఇవ్వలేమని సుప్రీం తేల్చిచెప్పింది. మంగళవారం లోగా వెల్లడించాల్సిదేనని స్పష్టం చేసింది అదనపు సమయం కోరడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మార్చి 12లోగా విరాళాల వివరాలు వెల్లడించాలని ఆదేశించింది. ఈ మేరకు బ్యాంకు చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. అలాగే ఆ సమాచారాన్ని మార్చి 15 సాయంత్రం 5 గంటల్లోగా బహిర్గతపర్చాలని ఈసీకి స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడి చేయడానికి గడువును జూన్ 30 వరకూ పొడిగించాలంటూ ఎస్‌బీఐ దాఖలు చేసిన -మిగతా 6 లో

# దేశ సాంకేతిక విప్లవంలో మహిళలే కీలకం


(మొదటి తరువాయి)

అంశం. అవి మహిళా సాధికారతలో చరిత్ర సృష్టించాయని ప్రధాని పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాల తీరును మోదీ తప్పుపట్టారు. నేను మహిళల సాధికారతపై మాట్లాడిన ప్రతిసారీ కాంగ్రెస్ వంటి పార్టీలు అవహేళన చేస్తుంటాయి. మోదీ పథకాలు క్షేత్రస్థాయి అనుభవాలకు లభించిన ఫలితాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం లక్‌పతి దీదీల విజయగాథలను వెల్లడించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలకు రూ. 2,000 కోట్లు మూలధన సహాయ నిధిని అందించారు. దీంతోపాటు ఈ బృందాలకు రూ. 8,000 కోట్లు విలువైన బ్యాంక్ రుణాలను అందించారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా 1,000 మంది మహిళలకు డ్రోన్లను పంపిణీ చేశారు. ఇప్పటికే వీటి వినియోగంపై వీరికి శిక్షణ ఇచ్చారు. ఈ పథకం కింద దాదాపు 15,000 స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు వ్యవసాయంలో వీటి వాడకంపై శిక్షణ ఇవ్వాలన్నది దీని లక్ష్యం. పంట పర్యవేక్షణ, ఎరువుల పిచికారీ, విత్తనాలు వేయటం వంటివి నేర్పిస్తారు.ముచ్చటగా మూడోసారి కేంద్రంలో బీజేపీ సర్కార్ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి తానే ప్రధానిగా బాధ్యతలు చేపడతానని.. మహిళలే ప్రాధాన్యతగా పథకాలు తీసుకొస్తామని స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హయాంలో మహిళల జీవితాలు దుర్భరంగా ఉండేవి. వారికి సాయం చేయడానికి బీజేపీ అన్నివిధాలా సహకరిస్తోంది. మరుగుదొడ్ల ఉపయోగం, శానిటరీ ప్యాడ్‌ల వాడకం, కలప, బొగ్గు వంటి వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు, బ్యాంకు ఖాతాల ఆవశ్యకత వంటి అనేక విషయాలను మహిళలకు వివరించాను. ఇలా చేసినందుకు నన్ను కాంగ్రెస్ వంటి పార్టీలు ఎగతాళి చేసి, అవమానించాయి. వివిధ ప్రభుత్వ పథకాల కింద రూ. 8 లక్షల కోట్లకుపైగా మహిళలకు పంపిణీ చేశాం. మహిళలకు చిన్నపాటి సాయం చేసినా వారు ఇతరులకు సాయం చేస్తారనేది నా అనుభవంలో తెలుసుకున్నాను. తమ కుటుంబాల కోసం ఆలోచించే రాజకీయ నాయకులు ఈ అంశాల గురించి ఎప్పుడూ అర్థం చేసుకోలేరు' అని మోదీ విమర్శించారు. 'సశక్త్ నారీ-విక్షిత్ భారత్' కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక బృందాలకు బ్యాంకు రుణాలుగా దాదాపు రూ. 8,000 కోట్లను మోదీ పంపిణీ చేశారు.

# వేడెక్కిన తెలంగాణ రాజకీయం

(మొదటి తరువాయి)

పోటీ సభలు నిర్వహించారు. షెడ్యూల్‌కు ముందే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పార్టీలు పూరిస్తున్నాయి. అభివృద్ధి పనుల ప్రారంభం, శంకు స్థాపనలతో సీఎం రేవంత్ స్పీడ్ పెంచారు. రేపు పరేడ్ గ్రౌండ్‌లో రేవంత్ మహిళాశక్తి సభ.. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ ముందే పథకాలను రేవంత్ ప్రారంభించేస్తున్నారు. అలాగే కరీంనగర్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కదన భేరి బహిరంగ సభ నిర్వహించనున్నారు. కాళేశ్వరంపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టి ఎన్నికలకు పార్టీని సిద్ధం చేసేలా కేసీఆర్ ప్రసంగించనున్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభ నిర్వహించనున్నారు. ఒకే రోజు మూడు ప్రధాన పార్టీల సభలతో ఆసక్తిగా తెలంగాణ రాజకీయం ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు



# డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను అభినందించిన మోడీ

తరంగాలు-న్యూఢిల్లీ,: డీఆర్‌డీవో రూపొందించిన మిషన్ దివ్యాస్త్ర విజయవంతమైంది. మిషన్ దివ్యాస్త్ర పేరుతో అగ్ని-5 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. ఏకకాలంలో బహుళ లక్ష్యాలను ఇది ఛేదించింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలను ప్రధాని మోడీ 'ఎక్స్' ట్విటర్ వేదికగా అభినందించారు. ఎంఐఆర్‌వీ సాంకేతికతతో అగ్ని-5 క్షిపణి రూపొందించారు. మిషన్ దివ్యాస్త్ర పేరుతో డీఆర్‌డీవో అగ్ని-5 క్షిపణిని ప్రయోగించారు. దేశీయంగానే ఎంఐఆర్‌వీ సాంకేతికతతో ఈ క్షిపణిని డీఆర్‌డీవో అభివృద్ధి చేసింది. మల్టీపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీ-ఎంట్రీ వెహికల్ సాంకేతికతతో దేశీయంగా దీనిని అభివృద్ధి చేశారు. ఈ ప్రయోగం విజయవంతంగా సక్సెస్ అయింది. దీంతో డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను అభినందిస్తూ ప్రధాని మోడీ ట్వీట్ చేశారు ఈ ప్రయోగం విజయవంతం కావడంతో చైనాకు భారత్ ఒక బలమైన సందేశాన్ని పంపించింది. ఈ ప్రయోగంతో భారతదేశ రక్షణ సామర్థ్యాల్లో ఈ విజయం గణనీయమైన పురోగతిగా ప్రశంసింపబడుతోంది. అగ్ని-5 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించి పరీక్షించినందుకు దీనికి దివ్యాస్త్ర అని పేరు పెట్టారు. సాంకేతికతతో ఒకే క్షిపణి బహుళ వార్‌హెడ్‌లను మోసుకెళ్లడానికి అనుమతించింది. ఇందులో ప్రతి ఒక్కటి స్వతంత్రంగా వివిధ శత్రు స్థానాలను లక్ష్యంగా చేసుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది భారతదేశ వ్యూహాత్మక రక్షణ ఆయుధాగారంలో కీలకమైన ఆస్తిగా ఉండనుంది. అంతేకాకుండా సాంకేతికతతో కూడిన అగ్ని-5 దేశం యొక్క నిరోధక సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా సంభావ్య ముప్పుల నుంచి మరింత శక్తివంతమైన.. బహుముఖ రక్షణను అందిస్తుంది.




# బీఆర్‌ఎస్, బీజేపీ.. రెండు పార్టీలు ఒక్కటే

(మొదటి తరువాయి)

సభ వేదికగా బీఆర్ఎస్ కు సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. తాము గేట్లు తెరిస్తే గులాబీ పార్టీలో ఎవరూ మిగలరని స్పష్టంచేశారు. కేసీఆర్ ఫ్యామిలీ తప్ప అందరూ కాంగ్రెస్ లోకి వచ్చేస్తారని అన్నారు. బీజేపీ ప్రకటించిన 9 సీట్లలో బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ప్రకటించలేదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రకటించిన 4 సీట్లలో బీజేపీ అభ్యర్థులను ప్రకటించడంలేదన్నారు.వీళ్ల అవగాహన ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఖమ్మం అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు పేరును ఎందుకు ప్రకటించలేదు? అని నిలదీశారు. గులాబీ పార్టీకి దిక్కులేదా? అని ప్రశ్నించారు. మహబూబాబాద్ సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత పేరు ఎందుకు ప్రకటించలేదు? ఆమెకు టికెట్ ఇవ్వరా? అని అడిగారు. కేసీఆర్, హరీష్ రావు ప్రాతినిధ్య వహిస్తున్న మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ కు అభ్యర్థి దొరకడంలేదా? అన్నారు. నిజామాబాద్ లో కవితకు టికెట్ ఎందుకు ఇవ్వడం లేదు? ప్రజలు మళ్లీ బండకేసి కొడతారని అనుమానమా? అని ప్రశ్నించారు. సికింద్రాబాద్ లో గతంలో పోటీ చేసిన శ్రీనివాస్ యాదవ్ కొడుకుకి టికెట్ ఎందుకు ఇవ్వడంలేదు? అని రేవంత్ నిలదీశారు.లోక్ సభ ఎన్నికల విజయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలుస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కు పార్టీకి కార్యకర్తలే బలమని స్పష్టం చేశారు. వారే హస్తం పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకొచ్చారని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ 9 స్థానాలు గెలిచింది. ఒక్కస్థానంలో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది. 10 స్థానాలకుగాను 9 సీట్లు గెలిపించినందుకు ఓటర్లకు రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. ఇప్పటికే మహలక్ష్మి, గృహజ్యోతి , ఆరోగ్యశ్రీ పథకాలను ఇచ్చిన మాట ప్రకారమే అమలు చేస్తున్నామన్నారు. మరో గ్యారంటీని అమలు చేయడానికి ఖమ్మంలో శ్రీకారం చుట్టామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తాజాగా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మంలో ప్రారంభించారు. పేదల ఇళ్లను దేవాలయాలుగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ. 22, 500 కోట్లు కేటాయించామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణ ప్రజలను పదేళ్లపాటు మోసం చేశారని మండిపడ్డారు.




# అభివృద్ధికి నిదర్శనం పులివెందుల

(మొదటి తరువాయి)

జరిగింది. ఈ మెడికల్ కళాశాల ప్రాంగణంలో ప్రధానంగా ఓపిడి బ్లాక్, ఐపీడి బ్లాక్, 24/7 అక్యూట్ కేర్ బ్లాక్ భవనాలు ఉన్నాయి. 2) పులివెందుల మైన్స్ సమీపంలో బనానా ప్రాసెసింగ్ యూనిట్ వద్ద.. రూ. 20.15 కోట్ల (రాష్ట్ర ప్రభుత్వం, పాడా నిధులతో) వ్యయంతో జిల్లాకే తలమానికంగా, అత్యాధునిక సాంకేతిక, సదుపాయాలతో 5 ఎకరాల్లో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ బనానా ప్యాక్ హౌస్ పులివెందుల మార్కెట్ కమిటీ భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో 600 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యమున్న నాలుగు (4÷-ఖ150) కోల్డ్ రూములు, 126 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఆరు (6÷-ఖ21) ప్రీ కూలింగ్ ఛాంబర్లు, లేబర్ క్వార్టర్స్, మిషనరీ రూమ్స్, 60 మెట్రిక్ టన్నుల వేయింగ్ బ్రిడ్జితో పాటు.. బనానా, స్వీట్ లైం కు సంబంధించి వేర్వేరుగా నాలుగు గ్రేడింగ్, క్లినింగ్, ప్యాకింగ్ లైన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. 3) పులివెందుల పట్టణంలో 2.79 ఎకరాల్లో రూ. 38.15 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ (రూ. 10కోట్లు), పాడా (రూ. 28 కోట్లు) నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మించిన డా. వైఎస్ఆర్ మినీ సెక్రెటేరియేట్ కాంప్లెక్స్ భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో గ్రౌండ్ ఎ÷-లోర్ లో ఆర్డీవో, స్పందన హాల్, అగ్రికల్చర్, పే/అకౌంట్స్, సబ్ ట్రెజరీ, 3కాన్ఫరెన్స్ హాళ్లు, రెండు టాయిలెట్ బ్లాక్స్ ఏర్పాటు చేశారు. ఫస్ట్ ఎ÷-లోర్ లో పాడా ఆఫీస్, పీఆర్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ కార్యాలయాలు, సీడీపీవో కార్యాలయం, రెండు కాన్ఫరెన్స్ హాళ్లు, రెండు టాయిలెట్ బ్లాకులు ఉన్నాయి. 4) పులివెందుల పట్టణ నడిబొడ్డున రూ. 70 లక్షల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన వైఎస్ఆర్ జంక్షన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో ప్రధానంగా సర్వాంగ సుందరంగా ఆకర్షనీయంగా ఏర్పాటు చేసిన ల్యాండ్ స్కెప్ మధ్యలో చూపరులను ఆకట్టుకునేలా డా. వైఎస్ఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది. 5) పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్ట్ లో భాగంగా... రూ. 11.04 కోట్లతో (రాష్ట్ర ప్రభుత్వం?ఏపీఎస్పీడిసిఎల్ నిధులు) అభివృద్ధి చేసిన సెంట్రల్ బౌలే వార్డుకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. వైఎస్ఆర్ జంక్షన్ కు 500 మీటర్ల దూరంలో అభివృద్ధి చేసిన ఈ మార్గంలో.. అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్, రోడ్డుకు ఇరువైపులా 3 మీటర్ల ఫుట్ పాత్, 2.25 మీటర్ల సీటింగ్ ఏరియా, బెంచిలు, 3 మీటర్ల పార్కింగ్ ఏరియా, స్టోన్ బొల్లార్డ్స్, రోడ్డుకు ఇరువైపులా నగిషీలతో తయారైన విద్యుత్ దీపాలు, పూల కుండీల ఏర్పాటుతో.. 6 మీటర్ల బిటి క్యారేజ్ వే వంటి ప్రత్యేకతలు పులివెందుల పట్టణ సరికొత్త జీవనశైలికి నాంది కానున్నాయి. 6) పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా.. రూ. 20.69 కోట్లతో అధునాతన వసతులతో 4595 చదరపు మీటర్లలో అధునాతన వసతులతో నిర్మించిన వైఎస్ జయమ్మ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ భావన సముదాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇందులో గ్రౌండ్ ఎ÷-లోర్ లో 58 షాపులు, మొదటి ఎ÷-లోర్ లో 32 షాపులతో పాటు.. టాయిలెట్ బ్లాకులను ఏర్పాటు చేశారు. పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా.. పట్టణ నడిబొడ్డున రూ. 80 లక్షల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన గాంధీ జంక్షన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సర్కిల్ లో అత్యంత సుందరంగా, జీవకళ ఉట్టి పడేలా ఆకర్షనీయంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహం, చుట్టూ పూలమొక్కలతో ల్యాండ్ స్కెప్, లైటింగ్స్ పులివెందుల పట్టణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 8) పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా.. రూ. 65.99 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో 100 ఎకరాల్లో ఏర్పాటు చేసిన డా. వైఎస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఇందులో.. ఎంట్రన్స్ ఎ÷-లాజా, ఎంట్రన్స్ వాటర్ ఫౌంటెన్, 'ఐ లవ్ పులివెందుల' ఎలివేటెడ్ స్టెప్స్, ఓ.ఏ.టి. ఏరియా, బ్రిడ్జి, మ్యూజికల్ లేజర్ ఫౌంటెన్, మేజ్ గా÷-డర్గ÷న్, కిడ్స్ ప్లే ఏరియా, కనెక్టింగ్ బ్రిడ్జి, ఐస్ ల్యాండ్ -స్టోన్ గజాబొ, గజాబొ పార్క్, పెర్గోలా, బోటింగ్ జెట్టీ, అర్బన్ ఫారెస్ట్ తదితర ప్రత్యేక సదుపాయాలు పులివెందుల పట్టణ వాసులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందివ్వనున్నాయి. 9) పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా.. ప్రయివేట్ పార్ట్నర్ ఆధ్వర్యంలో.. రూ. 175 కోట్ల పెట్టుబడితో 16.63 ఎకరాల్లో నిర్మించిన.. రెడీమేడ్ సూట్స్, వస్త్ర ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన, పేరెన్నికగన్న 'ఆదిత్య బిర్లా యూనిట్' ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారభించారు. ఈ పరిశ్రమ స్థాపనతో 2100 మందికి ఉద్యోగావకాశాలు అందనున్నాయి. ఇప్పటికే 500 మంది ఉద్యోగాలను కూడా పొందారు. 10) ఇడుపులపాయ ఎస్టేట్ లో రూ. 39.13 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ, పాడా నిధులతో 16 ఎకరాల్లో నిర్మించిన డా. వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఇప్పటికే పరిసర అందాలు, నెమళ్ల పార్కు, పచ్చదనంతో పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్న ఇడుపులపాయ ఎస్టేట్.. నూతనంగా ఏర్పాటు చేసిన డా. వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్ తో మరింత పర్యాటక శోభను సంతరించుకుంది. ఇందులో 48 అడుగుల వైఎస్ఆర్ విగ్రహం, ఆడియో విజువల్ బ్లాక్, ఫోటో గ్యాలరీ, ఎంట్రన్స్ బ్లాక్, పెవిలియన్ బ్లాక్ లతో పాటు.. చిల్డ్రన్ పార్క్, డిపేక్షన్స్, ట్రాపికల్ గా÷-డర్గ÷న్ లోటస్ పాండ్, స్టెప్పుడ్ గా÷-డర్గ÷న్, ఫ్లోరల్ పార్క్, స్టోన్ గాజెబోస్, పాదయాత్రకు సంబందించిన 21 విగ్రహాల సమూహం, 3 టాయిలెట్ బ్లాకులు పర్యాటకులకు సంతృప్తి స్థాయిలో ఆహ్లాదాన్ని, ఆనందాన్ని, సంతోషాన్ని అందివ్వనున్నాయి. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఈ రోజు తన సొంత గడ్డపై ముఖ్యమంత్రిగా మీ అందరిముందు నిలుచున్నానంటే.. మీ అందరి అభిమానం, ఆశీస్సులు, దీవెనలే' అన్నారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి.. పులివెందులలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతోందన్నారు. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి అనేది అనంతం అని.. కాలానుగుణంగా అభివృద్ధి కొనసాగుతూనే ఉంటుందన్నారు. సొంతగడ్డపై మమకారం ఎప్పటికీ తీరిపోయేది కాదన్నారు.? ?ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాలన్నింటిలోను.. జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు పాల్గొనగా.. జిల్లా ఎస్పి సిద్దార్థ్ కౌశల్, జాయింట్ కలెక్టర్ గణేశ్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు అన్ని కార్యక్రమాలను ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ అవినాష్ రెడ్డి లతో పాటు.. వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఎం. టి. కృష్ణబాబు, పాడ ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, స్థానిక నాయకులు, అధికారులు,

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

(మొదటి తరువాయి)

బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి 11 రోజులపాటు జరుగనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి యాదగిరి గుట్టకు వస్తున్న వేళ భారీగా కాంగ్రెస్ శ్రేణులు అక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాసేపు తోపులాట జరిగింది. కొందరు కాంగ్రెస్ నేతలను గుడి వద్దకు వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకోవడం చర్చనీయాంశమైంది. పోలీసుల తీరుకు నిరసనగా వారంతా ధర్నా చేపట్టారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారికి సర్దిచెప్పడంతో వారంతా శాంతించి ఆందోళన విరమించారు. ఇకపోతే యాదగిరిగుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి బ్రహ్మోత్సవాలు కావడంతో ఆ పార్టీ నాయకులు కూడా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. తొలి రోజు స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తీవాచనం, అంకురారోపణం, విశ్వక్సేనారాధన, రక్షాబంధనంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్ తో పాటు సీనియర్ మంత్రులు వేడుకల్లో పాల్గొని భద్రాచలం వెళ్లారు. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో కొండపైన దేవస్థానం అధికారులు ఆంక్షలు విధించారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు దర్శనాలను నిలిపివేసారు. కొండపైకి వచ్చే భక్తుల వాహనాలను అనుమతించలేదని స్పష్టం చేశారు. సీఎం, మంత్రుల పర్యటన తర్వాత యధావిధిగా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. 11 రోజులపాటు జరగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలు 21న జరిగే శృంగార డోలోత్సవంతో ముగియనున్నాయి. ప్రధాన ఆలయ ఉద్ఘాటన తర్వాత రెండోసారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్తర మాడ వీధుల్లో స్వామివారి కళ్యాణం



నిర్వహించనున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరిగే 11 రోజులపాటు స్వామి వారికి నిత్య మొక్కు, కళ్యాణాలు, సుదర్శన నారసింహ హవన పూజలను నిలిపివేసినట్లు అధికారులు వెల్లడించారు. కాగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అధికారులు చెప్పారు.స్వామివారి బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. పదివేల మంది కూర్చునేలా ప్రత్యేక కళ్యాణ మండపాన్ని ఆలయ అధికారులు సిద్ధం చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 17న స్వామివారి ఎదుర్కోలు, 18న తిరు కళ్యాణ మహోత్సవం, 19న స్వామి వారి దివ్య విమాన రథోత్సవం నిర్వహించనున్నారు. 13 నుంచి స్వామి వారి అలంకార సేవలు కొనసాగనున్నాయి. ఈనెల 15 నుంచి సంగీత సాహిత్య మహాసభలు జరగ నున్నాయి. బ్రహ్మోత్సవాలు జరిగే 11 రోజులపాటు ఆర్జిత సేవలైన నిత్య, శాశ్వత మొక్కు కళ్యాణాలు, సుదర్శన నారసింహ హోమం, బ్రహ్మోత్సవం వంటి పూజలను తాత్కాలికంగా రద్దు చేశారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి..



**తరంగాలు /ఖమ్మం బ్యూరో:** జిల్లా లో ధరణి కి సంబందించిన పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సముదాయంలో తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా లో ధరణి పెండింగ్ ఫైల్స్ ప్రక్రియ పై సమీక్షించి తహసీల్దార్ లకు పలు ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారీగా తహసీల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పై సమీక్షించారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్.డి.ఓ. గణేష్, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు నాగేశ్వరావు, మదన్ గోపాల్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




# పది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి బహుకరణ



**తరంగాలు/డోర్నకల్**
నర్సింహులపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యనఅభ్యసిస్తున్న 25 మంది విద్యార్థినిలకు పరీక్షా సామాగ్రిని మండల కేంద్రానికి చెందిన ఎనగాండ్ల క్రిష్ణారెడ్డి సోమవారం బహుకరించారు.ఈ సందర్భంగా ఎనగాండ్ల క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎదగాలన్న ఉద్దేశ్యంతో తోడ్పాటును అందించే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు.విద్యార్థులు చదువులో రాణించి పుట్టిన గ్రామానికి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన కోరారు.పదవ తరగతి పరీక్షల్లో పది శాతం జిపిఎ సాధించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ స్వప్న,సీనియర్ పాత్రికేయుడు ఈరగాని బిక్షం,బండి రమేష్,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కుస్రు పాషా

**-శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు సాజిద్ పాషా..**





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
హైదరాబాదులోని హజ్ భవన్ లో హజ్ కమిటీ చైర్మన్ గా కుస్రు పాషా పదవి బాధ్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా వరంగల్ నగరానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అయూబ్, కార్పొరేటర్ ఫురా?న్ ,ఉమ్మడి వరంగల్ జిల్లా మైనార్టీ రిపోర్టర్ల సంఘం అధ్యక్షులు మహమ్మద్ సాజిద్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గొల్లన రవి, 13వ డివిజన్ సీనియర్ నాయకులు కుద్దూస్ ,31 డివిజన్ సీనియర్ నాయకులు షబ్బీర్ మర్యాద పూర్వకంగా కుస్రోపాషా ను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు . ఇటీవల వక్స్ బోర్డ్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అజమతుల్లా హుస్సేన్ ని కలసి రానున్న పవిత్ర మాసమైన రంజాన్ మాసం గురించి ప్రత్యేకమైన ఏర్పాటు చేయమని కోరారు. అదేవిధంగా వరంగల్ నగరంలోని ఈద్గాలు గ్రేవ్ యార్డ్స్ గురించి నిధులతో పాటు వాటి నూతన కమిటీలు ఏర్పాటు చేయమని కోరారు. ఎన్నో ఏండ్ల వక్స్ భూములను అన్యాక్రాంతం నుంచి కాపాడాలని అట్టి భూముల మీద ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలని వరంగల్ నగర పక్షాన కోరారు. అజ్మతుల్లా ఈ విషయాలపై తగిన చర్యలు తీసుకొని వక్స్ భూములు కాపాడుతామని హామీ ఇచ్చారు .అదే విధంగా స్థానిక శాసనసభ్యులతో చర్చించి నూతన కమిటీలను ఏర్పాటు చేస్తానని వారు తెలిపినారు.

# ఒకటి,రెండు రోజుల్లో రైతులకు సాగునీరు అందిస్తాం..

**-ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సిరెడ్డి**



**తరంగాలు/పాలకుర్తి:**
పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల రైతులకు సాగునీరు అందించి పంటలను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని ఇంతకుముందే జిల్లా ఇంచార్జీ, రెవిన్యూ,సమాచార పౌర సరఫరాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వివరించానని నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే నీటిపారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారులను మంత్రి ఆదేశించారని,జిల్లాలోని దేవరుప్పుల,పాలకుర్తి మండల రైతుల పంట పొలాలను కాపాడేందుకు సాగునీరు వెంటనే అందించాలని ఆదేశించారని,కొంతమంది కావాలనే వారి రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారం చేస్తున్నారని,ఒకటి,రెండు రోజుల్లో దేవాదుల కాలువకు పాలకుర్తి,దేవరుప్పుల మండలాల రైతులు పండించిన పంట పొలాలకు సాగు నీరు అందిస్తామని,మంత్రిని కలిసిన విషయం తెలిసినా కూడా వారి స్వలాభం కోసం రైతులను మభ్యపెడుతున్నారని,రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని,ఎవరు కూడా ఆందోళన చెందవలిసిన అవసరం లేదని,రైతులకు సాగునీరు అందించి రైతుల పంటలను కాపాడుతామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.

# సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలి

**- ఎస్ఐ గంద్రాతి సతీష్**



**తరంగాలు /నరసింహుల పేట**
సంప్రదాయ క్రీడలను ప్రోత్సహిస్తే శారీరకంగా,మానసికంగా దృఢంగా తయారవుతారని నర్సింహులపేట ఎస్ఐ గంద్రాతి సతీష్ అన్నారు.ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో రాజీవ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్,నల్లగొండ,ఖమ్మం జిల్లాల స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు.గత మూడు రోజులుగా జరిగిన క్రీడలు ఆదివారం రాత్రితో ముగిసాయి.ఈ ముగింపు సమావేశానికి ఎస్ఐ సతీష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ క్రీడల్లో మొదటి విజేతగా నూతనకల్లు జట్టు నిలిచి ట్రోఫీతో పాటు రూ.40,000 ల నగదు బహుమతిని గెలుచుకున్నారు.ద్వితీయ విజేత ఎర్రబాడు జట్టు రూ.30,000లు, తృతీయ విజేత భూపాలపల్లి జట్టు రూ.25000లు,చతుర్థి విజేత గిరిమిల్ల జట్టు రూ .15000లు,పంచమ విజేత ఆలేరు జట్టు రూ.8000ల నగదుతో పాటు ట్రోఫీ ని గెలుచుకున్నారు.విజేతలకు ఎస్ఐ మరియు దాతల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ మన దేశంలోని యువతను ప్రోత్సహిస్తే ప్రపంచంలో భారతదేశం నెంబర్ వన్ అవుతుందని అన్నారు.ఈ రోజుల్లో సెల్ ఫోన్ తో చాలా బిజీ అయ్యారని ఒకే దగ్గర కూర్చొని కాలం వెళ్లదీస్తున్నారని దీనివల్ల శారీరకంగా అనారోగ్యం పాలవుతున్నారని రోజులో కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలని సూచించారు. క్రీడల్లో ఓటమి చెందిన వాళ్లు బాధపడకూడదని దానిలో లోపాలను సరిచేసుకొని విజయం సాధించాలని క్రీడాకారులకు సూచించారు.నేను చదువులో ఎక్కువగా రాణించలేకపోయానని క్రీడలు నేర్చుకోవడం వల్లనే పోలీసు ఉద్యోగానికి ఎంపికయ్యానని ఆయన తెలిపారు.గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడలను నిర్వహించడం గొప్ప విషయం అని రాజీవ్ యువజన సంఘం సభ్యులను ఆయన అభినందించారు.ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్షుడు దోమల యాదగిరి,రేఖ అనిల్,పొన్నం శ్రీకాంత్,కాస యాకన్న,గౌని యాదగిరి ఇతర సభ్యులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్,దాతలు బండ శ్రీనివాస్,జాటోత్ శ్రీనివాస్,బానోత్ దస్రు నాయక్,కొండ్రెడ్డి ఎల్లారెడ్డి,జినుకల వెంకట్ రాంనర్సయ్య,చెలిమల్ల గణేష్,ఇర్రి లింగారెడ్డి,భారత్ గ్యాస్ నాగార్జున,సూపర్ మార్కెట్ రాజేందర్ తదితరులు ఉన్నారు.

# దేవుడి సాక్షిగా డిప్యూటీ సీఎంకు ఇంతటి అవమానమా..!

**- ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని**



**తరంగాలు ప్రతినిధి/యాదాద్రి:**
యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి సాక్షిగా డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అవమానం జరిగిందని బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ రెడ్డి నాయకుల దగ్గర ఒక ఎస్సీ బిడ్డను క్రింద కూర్చో బెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సతీమణిని పైన కూర్చోబెట్టి బీసీ బిడ్డ అయిన కొండా సురేఖను క్రింద కూర్చోబెట్టారన్నారు. దేవుడి దగ్గరే ఇంత అవమానం జరిగితే దళిత జాతి ఎక్కడ చెప్పుకోవాలి?ఎవరికి చెప్పుకోవాలి? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైనా భట్టి విక్రమార్కనే అవమానించారన్నారు.74 యేండ్ల స్వాతంత్ర భారతంలో దళితులకు కాంగ్రెస్ పార్టీలో అవమానం జరుగుతుందన్నారు. యావత్ దళిత జాతిని అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి భట్టి విక్రమార్క ఫోటో పక్కన పెడుతున్నారని. ప్రభుత్వ యాడ్స్‌లో డిప్యూటీ సీఎం ఫోటోను పక్కన పెట్టారన్నారు.జరిగిన ఘటనపై నయా దేశ్ ముఖ్ సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భట్టి విక్రమార్కకు జరిగిన అవమానంపై కాంగ్రెస్ పార్టీ హైకామండ్ స్పందించాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటన జరగకుండా చూడాలని మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు.

# ఎస్టి ఎస్సి బిసి సంక్షేమ హాస్టల్స్ లో బెడ్స్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం జిల్లాలో ఎస్టి, ఎస్సి, బీసీ, సంక్షేమ హాస్టల్స్ లో చదివే విద్యార్థుల కోసం తయారు చేస్తున్న ఐరన్ బెడ్స్ నాణ్యతను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పరిశీలించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సముదాయ భవనం జిల్లా జైళ్ల శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు ఈ ఐరన్ బెడ్ లను తయారీ చేయిస్తున్నారు. ఇందుకు సంబంధించిన నమూనా బెడ్స్ నాణ్యత ప్రమాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి.డి. సోషల్ వెల్ఫేర్ అధికారి కె. సత్యనారాయణ, బి. సి. వెల్ఫేర్ అధికారి జ్యోతి,డి.డి. ట్రైబల్ వెల్ఫేర్ అధికారి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# క్యాంబ్రిడ్జ్ మోంటెస్సోరి ప్రీ స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు..

**-పిల్లల పై ఒత్తిడి లేకుండా సృజనాత్మకత పెంచేలా విద్య ఉండాలి..**

**- హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..**



**తరంగాలు/హనుమకొండ జిల్లా ప్రతినిధి:**
హనుమకొండ లోని గోపాలపూర్ నందుగల క్యాంబ్రిడ్జ్ మాంటిసోరి ప్రీస్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వరంగల్ వెస్ట్ నాయిని రాజేందర్ రెడ్డి హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ పిల్లలు చేసే కల్చరల్ ఆక్టివిటీస్ ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా అనేది ఒత్తిడి లేకుండా విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచేలాగా ఉండాలన్నారు. అమెరికా వంటి ప్రపంచ స్థాయి విద్య విధానం ఉదాహరణగా గుర్తు చేశారు. మన వరంగల్లో ప్రపంచ స్థాయి విద్యా అందుబాటులోకి రావడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ, ఐలి ని మరియు ప్రిన్సిపల్ శ్రావణి తాబేటి ని, అభినందించారు. ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అజీజ్ ఖాన్, మాట్లాడుతూ. వార్షికోత్సవంలో స్కూల్ యాజమాన్యం ఉద్యోగులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో భాగస్వాములు అవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల ఆటపాటలు చూసిన తల్లిదండ్రులు కేరింతలు కొట్టారు. మాజీ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ తెలంగాణ డాక్టర్ పిల్లి సాంబశివరావు, రామప్ప ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ చంద్రమోహన్ గౌడ్ హాజరై ఇండోర్ ఔట్డోర్ స్పోర్ట్స్ నందు సైన్స్ ఫెయిర్, ట్రెడిషనల్ డ్రెస్, వివిధ కేటగిరీల్లో విద్యార్థులకు అవార్డ్స్ , అండ్ సర్టిఫికెట్లు అందజేశారు. కొసమెరుపుగా విద్యార్థుల తల్లిదండ్రులు డాన్సులు చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఐలి నాగేశ్వరరావు , జంపాల మనోహర్ , తాబేటి రాజేందర్ కమల్, అశోక్, రఘు బొల్లపల్లి,
సతీష్ , ప్రోగ్రాం కోఆర్డినేటర్ రజిని జంగేటి ప్రీస్కూల్ ఫ్యాకల్టీ చందన రెడ్డి, రమ్య, సంగీత, కావ్య, నవీన్, ప్రవళిక తో పాటు విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ యంత్రాలు లేనందున మండల అధికారులు విధులకు దూరం



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లా సత్తుపల్లి అనేక వ్యవసాయ శాఖ కేంద్రాలలో బయోమెట్రిక్ యంత్రాలు లేకపోవడంతో మండల వ్యవసాయ అధికారులు సకాలములో విధులకు హాజరు కావడంలేదు. వారి నడవడిక ఇష్టారాజ్యంగా విధులకు ఒక్కొక్కరు పది రోజులకు ఒకసారి విధులకు హాజరవుతున్నారు.ఈ మధ్యలో సత్తుపల్లిలో భూసార పరీక్ష కేంద్రాలలో పనిచేయుచున్న మండల అధికారి పది రోజులకు ఒకసారి విధులకు హాజరు కావడం వల్ల రైతులకు అందుబాటులో లేకపోవడం వల్ల భూసార పరీక్ష కేంద్రంలో రైతులు ఇబ్బందులకు గురి కావడంతో ఆందోళన చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి బయోమెట్రిక్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. వ్యవసాయ భూసార పరీక్ష కేంద్రాలలో సాయిల్ బెస్ట్ వ్యవసాయ క్షేత్ర మండల అధికారులు లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారా జీతాలు తీసుకుంటూ ప్రైవేట్ వ్యాపారులకు కొమ్ము కాస్తున్నారనీ అందులో ఒక ,అధికారి నేరుగా నన్ను రాష్ట్ర వ్యవసాయక సంచాలకులు నన్ను విధులకు పది రోజులకు ఒకసారి వెళ్ళమన్నారని ధైర్యంగా చెప్పుకుంటున్నారు. వెంటనే వ్యవసాయ శాఖలో వ్యవసాయ శాఖ మంత్రి బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేసి అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు మంత్రికి వినతి పత్రం అందజేశారు. లేని పక్షంలో ముఖ్యమంత్రిని కలిసి మండల వ్యవసాయ శాఖ అధికారులను తొలగించాలని వారి మీద కటిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ అంటే బిల్లా రంగా పార్టీ

**-సీఎం రేవంత్ రెడ్డి**
**-మణుగూరు ప్రజా దీవెన సభలో ముఖ్యమంత్రి బిఆర్ఎస్ హెచ్చరిక**



పినపాక/తరంగాలు

బీఆర్ ఎస్ అంటే బిల్లా రంగా సమితి అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా మణుగూరు ఐటిఐ గ్రౌండ్ లో గ్రౌండ్ లో నిర్వహించిన ప్రజాదీవెన బహిరంగ సభలో ఆయన కెసిఆర్ పై దుమ్మెత్తి పోశారు. అంతకు ముందు భద్రాచలం మార్కెట్ యార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల పథకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ బహిరంగ సభను ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ ను ప్రజలు 100 మీటర్ల లోతు బొందపెట్టారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ముఖ్యపాత్ర పోషించింది. అందుకే ఈ జిల్లాకు ముగ్గురు కీలక మంత్రి పదవులు దక్కాయి. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్ ని లక్షా యాబై వేల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఖమ్మంలోనే తెలంగాణ తొలి దశ ఉద్యమం ప్రారంభం. 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమం ఖమ్మంలోనే ప్రారంభమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మలిదశలోనూ అత్యంత కీలకమైన పాత్ర పోషించింది. ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే అభయహస్తం గ్యారంటీలను అమలు చేశాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ గాంధీ ఆరోగ్య భీమా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగంపై జీరో కరెంటు బిల్లులు ఇప్పటికే ప్రారంభించాం. ఇక నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను రూ.22,5000 కోట్లతో సోమవారం ప్రారంభించుకున్నాం. ఇప్పటికే 30వేల ప్రభుత్వ ఉద్యో నిరుద్యోగులకు అందజేశాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

**పదేళ్ల తర్వాత పేదోళ్ల కళ్ళల్లో ఆనందం చూస్తున్నాం**

అంతర్జాతీయ స్థాయిలో పరువు తీసిన కేసిఆర్ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర పరువును జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తీసేసారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని దొంగల చొరబడి దోసుకున్నారని దోయబట్టారు ప్రాజెక్టుల పేర్లు మార్చి అందిన కాడికి కాజేశారు. కాలేశ్వరం మేడిగడ్డ సుందిళ్ల ప్రాజెక్టులు ఎందుకు నిదర్శనం అన్నారు.

**అసత్య ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోం**

బిజెపి బిఆర్ఎస్ రెండూ ఒకటే.. బిజెపి బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేవలం ఎనిమిది మంది బిజెపి ఎమ్మెల్యేలు ఉన్న ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలకు మించి ఉండదని అనడంలోనే ఇది బహిర్గతం అవుతుందని



అన్నారు. ఈ రెండు పార్టీలు ఎలాగైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలని కుట్రలు పన్నుతున్నాయని అన్నారు ఇందుకోసం మోడీ కేడి కుట్రలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మాతో పెట్టుకుంటే ఎవరు బాగుపడలేదని అడ్డం వచ్చిన వారిని బండ పెట్టి తొక్కుతామని హెచ్చరికలు జారీ చేశారు.

# కాజీపేట అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తా

**-ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతాం**
**-పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,**

తరంగాలు /హనుమకొండ ప్రతినిధి

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నూటికి నూరు శాతం అమలు చేస్తామని,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం పేదల పక్షాన పనిచేయడం కాంగ్రెస్ పార్టీ నైజం అని ఆయన అన్నా రు. కాజీపేట అభివృద్ధి పట్ల తాను ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధిలో.. కాజీపేటను అగ్రస్థానంలో నిలుపుతానని ఆయన తెలిపారు. సోమవారం కాజీపేట చౌరస్తాలో కాజీపేట పోలీస్ స్టేషన్ నుండి సోమిడీ బొడ్రాయి వరకు 60ఫీట్ల రోడ్డు, డివైడర్ ద్వారా ఇరు వైపులా లైటింగ్స్ తో, కాజీపేట నుండి సోమిడీ వరకు నూతనంగా వాటర్ పైప్ లైన్, అభివృద్ధి కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్ యాదవ్,63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి శంకుస్థాపన చేసారు. కాజీపేట అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంతవరకు కాజీపేట అభివృద్ధి కి నోచుకోలేదంటూ



ఇప్పుడు మన కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక రంగాల్లో హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణం అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి అని, కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని, వీలైనంత త్వరలో అనేక రంగాల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.కాజీపేట పట్టణాన్ని వీలైనంత త్వరలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడ తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్,అబు బక్కర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నల్లబోలా సతీష్, రావుల సదానందం, రమణారెడ్డి,సుంచు అశోక్,గుంటి కుమార్,పిఎసిఎస్ డైరెక్టర్ రాజయ్య యాదవ్,బంక సంపత్ యాదవ్,అంకుష్,మేకల ఉపేందర్,ఆరూరి సాంబయ్య,సిరిల్ లారెన్స్, సుధాకర్,నీలక్క,రవికిరణ్, బైరబోయిన రమేష్,దొంగల కుమార్,బర్ల రాజ్ కుమార్,గుర్రం అమర్నాథ్, రైల్వే పెన్షన్ అసోసియేషన్ సభ్యులు, కాజీపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, 62వ 63వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ సైనికులు, తదితరులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళలు ప్రశ్నించే స్థాయికి ఎదగాలి

**-డాక్టర్ అనితారెడ్డి ...**



తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:

మహిళలు తమ ఆలోచనలను ఆచరణలో పెట్టి ప్రశ్నించే స్థాయికి ఎదగాలని ది. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ ఛైర్మన్ , అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ కరుకాల అనితా రెడ్డి అన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు పురస్కరించుకుని , సుబేదారి లోని వనం మహిళా సొసైటీ ,ఆద్వర్యంలో సిస్టర్ నిర్మల అద్యక్షతన ఘనంగా నిర్వహించారు. అశుంతనిలయం హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ అనితా రెడ్డి, విశిష్ట అతిధిగా ఫెర్టి9 సంతాన సాఫల్యత కేంద్రం ప్రతినిధి డాక్టర్ అనుష పాల్గొన్నారు. మహిళలకు ఆర్థిక ఎదుగుదల సమాజ కుటుంబ సహకారం లభించిన నాడే మహిళల దినోత్సవాలకు సార్ధకత చేకూరుతుందని,మహిళలు తమ ఆలోచనలను ధైర్యంగా ఆచరణలో పెట్టే ఆర్థికంగా ఎదగాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ,డాక్టర్ అనుష మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.40 సంవత్సరాలపైపడిన మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు, అనంతరం ఫెర్టి9 ఆసుపత్రి ద్వారా ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.తను అడుగగానే ఉచిత వైద్య శిబిరము నిర్వహించిన ఫెర్డి9 ఆసుపత్రి వైద్య బ్రుందాన్ని డాక్టర్ అనితా రెడ్డి ఈ సందర్భంగా అభినందించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, డాక్టర్ అనుష,సిస్టర్ నిర్మల, ఎర్ర శ్రీకాంత్, సంతోష్,డాక్టర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు,

# రంజాన్ పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**-డి.ఎస్.పి రాజశేఖర్ రాజు...**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:

మిర్యాలగూడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో మిర్యాలగూడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో రంజాన్ పండుగ మాసం ప్రారంభం సందర్భంగా "పీస్ కమిటీ" సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశానికి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ముస్లిం మత పెద్దలు, వార్డు కౌన్సిలర్లు, హిందూ సంఘాల నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా డిఎస్పీ అందరూ ప్రతి పండుగను మతాలకు అతీతంగా శాంతియుతంగా నిర్వహించుకోవాలని, చట్టాన్ని అతిక్రమించకుండా పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదు అని సూచించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ ఒకటవ పట్టణ సిఐ సుధాకర్ ,రెండవ పట్టణ సిఐ నాగార్జున , ఎస్.ఐ లు రాంబాబు,కృష్ణయ్య, ట్రాఫిక్ యస్.ఐ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**ఇట్లు**
మిర్యాలగూడ 2వ పట్టణ సి.ఐ
పి.నాగార్జున



## తెలంగాణ రాష్ట్ర హజ్ బోర్డ్ చైర్మన్ ఖుస్రో పాషా ను కలిసిన రహత్ పర్వీన్



తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర హజ్ బోర్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఖాజీపేట దర్గా పీఠాధిపతి ఖుస్రో పాషా ని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ శాఖ ప్రధాన కార్యదర్శి రహత్ పర్వీన్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఖాజా పాషా, వరంగల్ డిస్ట్రిక్ట్ మైనార్టీ వైస్ చైర్మన్ మహమ్మద్ జమిరుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ చారిత్రాత్మక నిర్ణయం

### -అచ్చ సుదర్శన్,అధ్యక్షుడు పి ఆర్ టి యు నడికూడ



**తరంగాలు/నడికూడ:** ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలకు ఉచిత విద్యుత్ అందిస్తామని నిన్న సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై పి ఆర్ టి యు నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్ హర్షం వ్యక్తం చేశారు. నిన్న జరిగిన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సీఎం సమావేశం నిర్వహించడం ఒక మంచి సంప్రదాయమని ఈ సమావేశంలో ఉపాధ్యాయ సమస్యలపై సబ్ కమిటీని ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్న సీఎం అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు చెందిన పేద విద్యార్థులు చదువుతారు కాబట్టి వారి ఆయా పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. గతంలో కరెంటు బిల్లులపై ఎందరో ప్రధానోపాధ్యాయులకు విద్యుత్ శాఖ నుండి మేమో లు కూడా రావడం జరిగిందన్నారు. ప్రజా పాలనలో చాలామంది ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, స్కావెంజర్స్ ను ఇవ్వాలని దరఖాస్తులు అధికారులకు చేసినారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి పాఠశాలకు ఉచిత విద్యుత్ మరియు స్కావెంజర్ ప్రకటనపై పి ఆర్ టి యు నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్ హర్షం వ్యక్తం చేస్తూ, రేపు జరగబోయే సబ్ కమిటీలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన డిఎ లపై సముచిత నిర్ణయం తీసుకుంటారని అదేవిధంగా పిఆర్సి త్వరలో అమలు

# డీసీపీ బారీపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల నిరసన

**-ప్రెస్ క్లబ్ నుంచి కమిషనరేట్ వరకు ర్యాలీ**
**-సీపీకి వినతి పత్రం**
**-ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో డీసీపీపై ఫిర్యాదు**





**తరంగాలు హన్మకొండ ప్రతినిధి**
వరంగల్ ఎస్ఎన్ఎం క్లబ్ దగ్గర ఆదివారం జరిగిన రాష్ట్ర మంత్రుల అధికారిక కార్యక్రమం కవరేజ్‌కి వెళ్లిన జర్నలిస్టులపై వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ అబ్దుల్ బారీ చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా సోమవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్, జర్నలిస్ట్ యూనియన్ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రెస్‌క్లబ్ నుంచి కమిషనరేట్ వరకు ర్యాలీగా వెళ్లారు. కమిషనరేట్‌లో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను కలిసి ఇటీవల జర్నలిస్ట్‌లపై జరుగుతున్న దాడులను వివరించారు. మంత్రుల కార్యక్రమాలను కవరేజ్ చే సే క్రమంలో కొంత మంది పోలీస్ అధికారులు అకారణంగా, అత్యుత్సహం ప్రదర్శించి జర్నలిస్ట్‌లను నెట్టి వేయడం, దుర్భషలాడం చేస్తున్నారని ఆయనకు విన్నవించారు. సెంట్రల్ జోన్ డీసీపీ బారీ నుంచి ఇటీవల కాలంలో జర్నలిస్టులకు పలుమార్లు చెదు అనుభవం ఎదరైనట్లు వారు వివరించారు. జర్నలిస్ట్‌లను దూషించిన డీసీపీ బారీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉదతం చేస్తామని జర్నలిస్ట్ సంఘాల నేతలు సీపీ దష్టికి తీసుకు వెల్లారు.

**-విచారణ చేసి చర్యలు తీసుకుంటా...**

ప్రతి సందర్భంలో జర్నలిస్టులు, పోలీసులు కలిసి పనిచేయాల్సి ఉంటుందని, ఎవ్వరు కూడా నిబంధనలను అతిక్రమంచిన ఇబ్బందిగా ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. జర్నలిస్టులను దూషించిన విషయంలో విచారణ చేసి చర్యలు తీసుకుంటానని ఆయన హామి ఇచ్చారు. సమస్యలను శాంతి యుత వాతావరణంలోనే పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో డీసీపీ ఫిర్యాదువరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సమాధానంపై జర్నలిస్ట్‌లు సంతప్తి చెందలేదు. డీసీపీ బారీ క్షమాపణ చెప్పే వరకు ఆందోళనలు విరమించేది లేదని, ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేసన్‌లో బాధితులు నితీష్, శ్యాం, అజయ్‌లతో వేరు వేరుగా ఫిర్యాదు చేశారు. జర్నలిస్టుల ఫిర్యాదలపై తొలత ఇంతేజార్‌గంజ్ పోలీసులు రశీదు ఇవ్వడానికి కూడా నిరాకరించారు. పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించడంతో ఎట్టకేలకు పోలీసులు రశీదులు అందజేశారు. దీంతోపాటు టీయూడబ్ల్యు జే (ఐజేయూ) వరంగల్ శాఖ తరుపున కూడా డీసీపీపై ఫిర్యాదు చేశారు. ఒకటి రెండు రోజుల్లో పోలీస్ ఉన్నత అధికారుల నుంచి స్పష్టమైన హామి రాకుంటే ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని, డీసీపీ బారీపై చర్యలు తీసుకోవాలని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య కోశాధికారి బొల్ల అమర్ , నేతలు గాడిపెల్లి మధు, బీఆర్ లేనిన్, కేశవమూర్తి, పిన్నా శివకుమార్, కక్కెర్ల అనిల్ మిద్దెల రంగనాద్ రాంచందర్,ఎన్ ఎస్ రావు మట్టదుర్గాప్రసాద్, తోట సుధాకర్, పెద్దిష్, గుంటి విద్యా సాగర్ ఇనుగాల కిషోర్ కష్ణమోహన్, అమర్, కంకణల సంతోష్, తుమ్మ శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కే దుర్గాప్రసాద్ బుడిగె శ్రీను, యాంసాని శ్రీనివాస్ గొకరపు శ్యామ్ అల్లం రాజేష్ వర్మ జాయింట్ సెక్రెటరీ విష్ణు వర్ధన్ వలిషెట్టి సుధాకర్ సంపేటసుధకర్ వరప్రసాద్ ఇసి మెంబర్లు డాక్టర్ ఎన్ భారత్ మంచల రాజు గుండే బోయిన దిలీప్ కే.వేణుగోపాల్ దొమ్మటి శ్రీకాంత్ బాలువరి విజయ్ పాల్ వీరగొని హరీష్ అశోక్, తాల్ల పల్లివేణు, యూ తిరుపతి, కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన అంటేనే కరువులు,కష్టాలు

**-ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు..**
**-90 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రజాదరణ కోల్పోయింది..**
**-పంటల సాగుకు నీళ్ళందించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం...**
**-బీటలు భారిన పంటపొలాలతో రైతన్నల గోసలు..**
**-పార్లమెంటు ఎన్నికల్లో బి.ఆర్.ఎస్.కు మద్దతు తెలిపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారు..**
**-బి.ఆర్.ఎస్.కార్యకర్తలు దైర్యంగా ఉండాలి..**
**--మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి...**



**తరంగాలు,/పరకాల:**
కాంగ్రెస్ పాలన అంటేనే కరువులు కష్టాలని,ఈ కరువు కాలం తెచ్చింది కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.సోమవారం దామెర మండలం ఒగ్లాపుర్ గ్రామంలో ఏర్పాటుచేసిన బి.ఆర్.ఎస్.మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ...నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్.ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నాం.కానీ నేడు ప్రస్తుత ఎమ్మెల్యే కి పరకాలలో అభివృద్ధి కనిపిస్థలేదని అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కొందరు వారి స్వార్ధ రాజకీయాల కోసం పార్టీ మారుతున్నారు. అలాంటి సంఘటనలు చూసి కార్యకర్తలు ఎవరు కుంగి పోవద్దు,కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పాత ఆకులు రాలిపోతేనే కొత్త ఆకులు చిగురిస్తాయి.పార్టీకి ద్రోహం చేసి ఒక్కరూ పార్టీ మారితే పది మంది కొత్త వారిని తయారుచేయగల సత్తా మన బి.ఆర్.ఎస్.పార్టీకి ఉందన్నారు.కాంగ్రెస్ పై 90 రోజుల్లోనే ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాటం చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని మోసపూరిత ఆరు గ్యారెంటీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ హామీల అమలులో విఫలం అయిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు ఒక సైనికుడిలా పనిచేయాలని,పరకాల నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గడిచిన పదేళ్లలో పార్టీలకు అతీతంగా పరిపాలన కొనసాగించిన ఘనత బి.ఆర్.ఎస్.ప్రభుత్వానిదని అన్నారు. నేడు సాధ్యంకాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఆగం చేస్తుందన్నారు .కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుంది.నేడు పంటలకు సాగుకు నీరందక రైతులు అరిగోస పడుతున్నారు.మీకు చిత్తశుద్ధి వుంటే ప్రాజెక్ట్ పునరుద్దరణ చేసి ఎండిపోతున్న పంటలకు నీరివ్వండి.కాంగ్రెస్ ప్రజాపాలనను పక్కకు పెట్టి పార్టీ పిరాయింపుల మీద దృష్టి పెట్టిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలపక్షాన పోరాటం చేస్తామన్నారు. కక్ష సాధింపుచర్యలపై కాదు మీ అధికారం చూపేది..ప్రజా సమస్యల పరిష్కారం కోసం చూపండి. బి.ఆర్.ఎస్.కార్యకర్తలపై ఎలాంటి దుచ్చర్యలకు పాల్పడిన ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు,సొసైటీ చైర్మన్లు,సభ్యులు,బి.ఆర్.ఎస్.నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికాంబ మనోవికాస కేంద్రానికి వ్యాన్ల బహుకరణ

### -వర్చువల్ ద్వారా బస్సులను ప్రారంభించిన సంగీత పాఠశాల అధినేత వీణా పందిరి..



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** వికలాంగులతో కలిసి మల్లికాంబ నిర్వాహకురాలు రామలీల రిబ్బన్ కట్ చేసి బస్సులను ప్రారంభించారు. నూతన బస్సులతో మల్లికాంబ మనోవికాస కేద్రం నిర్వాహకులు, మానసిక వికలాంగులు అమెరికాలోని వర్జీనీయకు చెందిన నోట్స్ ఎన్ బీట్స్ సంగీత పాఠశాల అధినేత హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రానికి రెండు స్కూల్ వ్యాన్లను బహుకరించారు. ఈ మేరకు సంగీత పాఠశాల అధినేత వీణా పందిరి సోమవారం మల్లికాంబ మనోవికాస కేంద్రంలో వ్యాన్లను వర్చువల్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా జూమ్ కాల్ ద్వారా వీణా పందిరి మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులతో పాటు మానసిక దివ్యాంగులుతో మాట్లాడి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు మనోవికాస కేంద్రానికి పొంటి సహాయ సహకారాలు కావాలన్న తన దృష్టికి తీసుకువస్తే సహాయం చేస్తానన్నారు. మా సంగీత పాఠశాల ఆద్వర్యంలో చాలా సంవత్సరాలుగా స్వచ్చంద సంస్థలు, వికలాంగ సంస్థలకు ఎన్నో సహాయ సహకారాలు చేశామన్నారు. ఆనంతరం మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకురాలు బండా రామలీల మాట్లాడుతూ మా సంస్థకు బహుకరించిన వ్యాన్ల తో మానసిక వికలాంగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుదన్నారు. 3 వ్యాన్లు బహుకరించిన వీణా పంపిరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికాంబ సంస్థ ఈసీ మెం - బర్ కోడం కళ్యాణ్, సిబ్బంది, మానసిక వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చూపు బొడ్డు సునీత వైపే

**-వరంగల్ ఎంపీ టికెట్.. విద్యా వేత్త బొడ్డు సునీత ఆనంద్ కుమార్ కే**
**-విద్యావేత్త.. ఆమె కుటుంబం అంతా కాంగ్రెస్.. పేద వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం.. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ..**
**-రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ప్రతి హామీ కాంగ్రెస్ అమలు చేస్తుంది..**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
విద్యావంతురాలిగా .. ఎందరో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు బాటలు వేశారు... పేద వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వరంగల్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ కోసం పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్న బొడ్డు సునీత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ.. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలో పేద బడుగు బలహీన వర్గాలు అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకు పోతున్నా రు.. కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన ప్రతి హామీ రాష్ట్రంలో అమలవుతుంది. గత పాలకులు, ప్రభుత్వ ధనాన్ని దోచుకోవడం దాచుకోవడం తప్ప.. ప్రజలకు వారు చేసింది శూన్యమని ఆమె విమర్శించారు. 100 రోజుల్లో ఇచ్చిన ఆరు హామీలు తప్పక అమలవుతాయి. తనకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ కేటాయిస్తే... బడుగు బలహీన వర్గాల సమస్యలపై పార్లమెంట్లో నిలదీస్తా.. పేద ప్రజల గొంతుకగా నా ప్రతి అడుగు ఉంటుంది అంటున్నా.. వరంగల్ పార్ల మెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న మీరు.. మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది అని అడుగగా సమాధానంగా బొడ్డు సునీత ఆనంద్ మహిళ ల అభివృద్ధికి నిరంతరం పని చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు మహిళల సంక్షేమం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ నిలబెట్టుకోవడం లేదు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చింది అని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు సమాధానంగా బొడ్డు సునీత ఆనంద్ : ఇచ్చిన 6 గ్యారంటీల్లో మహిళలకు ఫ్రీ బస్సు, జీరో కరెంటు బిల్లు, 500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే లక్ష్యంగా.. కాంగ్రెస్ పని చేస్తుంది.. పనిలేని ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ఆరోపణలు చేస్తుంది. ప్రజలు వారి మాటలు విశ్వసించరు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక ఎంపీ స్థానాల్లో గెలుపు తథ్యం.. కాంగ్రెస్ పార్టీలో మహిళలకు సముచిత స్థానం లభిస్తుందా? మహిళల అభివృద్ధి జరుగుతుందా అంటే?బొడ్డు సునీత ఆనంద్ : 33 శాతం రిజర్వేషన్ మహిళలు కల్పిం చాలనే లక్ష్యమే కాంగ్రెస్ పార్టీ చేయం.. అందుకే అన్ని రంగాల్లో మహిళలకు అగ్ర స్థానం కల్పిస్తుంది కాంగ్రెస్ పార్టీ మాత్రమే.. కాంగ్రెస్ పార్టీ మీకు టికెట్ కేటాయిస్తే ఈ ప్రాంత ప్రజలకు మీరు ఎలాంటి సేవలు అందిస్తారు అంటే బొడ్డు సునీత ఆనంద్ : కాంగ్రెస్ అధిష్టానం టికెట్ కేటాయిస్తే నిత్యం పేద ప్రజల కోసం పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలో పేతమే లక్ష్యంగా నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తా.. గత పాలకులు నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి ప్రజాధనాన్ని లూటీ చేశారు. కానీ కాంగ్రెస్ ప్రజల కోసం పనిచేసే పార్టీ అని తెలిపారు. ప్రజల ఆశీర్వాదం తప్పక కాంగ్రెస్ పార్టీపై ఉంటుందని ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**తరంగాలు/మరిపెడ :**
శ్రీ సాయి శుర్తి కళాశాల మైదానం మరిపెడా లో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్రం ద్వారా బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు రాము పీ ఈ టి వీరన్న, యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు సురేష్ ముఖ్య అతిథులుగా హాజరై ఆటల పోటీలను ప్రారంభించారు.ముఖ్యంగా విద్యార్థులు మానసిక ఉల్లాసం కొరకు ,ఆటలు ఆడడం వల్ల విద్యార్థులకు ఆరోగ్యం, మేధాశక్తి పెంపొందించుకోవచ్చు అని అన్నారు. వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్ ఆటలాడిన విద్యార్థులకు బహుమతులు ఇస్తూ గెలుపు ఓటములు మానవ జీవితంలో సహజమని అవి ఎక్కువ పట్టించుకోవద్దని తెలియజేస్తూ విద్యార్థుల ముందుకెళ్తూ తన జీవితంలో అభివృద్ధిని సాధించాలని కోరారు.






# డబుల్ బెడ్రూం బొమ్మకే పరిమితం

## -మంత్రి పొంగులేటి



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో భద్రాచలం/మణుగూరు

గత పదేళ్లలో ఎన్ని ఇళ్లు ఇచ్చారని, డబుల్ బెడ్రూం బొమ్మకే పరిమితమైందని మాజీ సీఎం కేసీఆర్ ను ఉద్దేశించి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యనించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా భద్రాచలం, మణుగూరు ప్రాంతాల్లో జరిగిన సభల్లో పొంగులేటి మాట్లాడారు. రాష్ట్రాన్ని రూ. 7లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన గత ప్రభుత్వం భద్రాద్రి రాముడికి రూ. 100కోట్లు కూడా ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదో గ్యారంటీగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మంజూరు చేస్తామని తెలిపారు. దళిత, గిరిజనులకు రూ. 6లక్షల చొప్పున, మిగిలిన వారికి రూ. 5 లక్షల చొప్పున ఇంటి నిర్మాణానికి ఇస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2.90 లక్షల డబుల్ బెడ్రూం ఇళ్ల టెండర్లు పిలిచి 1.49 లక్షలు మాత్రమే నిర్మించి.. కేవలం 90వేలు మాత్రమే లబ్ధిదారులకు పంపిణీ చేసిందన్నారు. గత ప్రభుత్వంలాగా పింక్ కండువాలకే కాకుండా... గ్రామసభలు నిర్వహించి అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వర్తింపజేస్తామని అన్నారు. ఈ సభల్లో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రోహిత్ చౌదరి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, మట్టా రాగమయి, రాంచందర్ నాయక్, తెల్లం వెంకట్రావ్, కూనంనేని సాంబశివరావు, రాందాస్ నాయక్, డీసీసీ అధ్యక్షులు పోదెం వీరయ్య, పువాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు,మద్దినేని బేబీ స్వర్ణ కుమారి,బొర్రా రాజశేఖర్,మువ్వా విజయ బాబు,తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచే రంజాన్ ఉపవాస దీక్షలు

(మొదటి తరువాయి)



నుంచి మన దేశంలో ఉపవాస దీక్షలు ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మన దేశంలో 12వ తేదీ నుంచి మంగళవారం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మాసంలో ప్రపంచంలోని ముస్లింలందరూ ఉపవాస దీక్షను కొనసాగిస్తారు. ఇస్లాం మతం ఆచారాల ప్రకారం, ఉపవాసాన్ని విరమించడానికి, ఉపవాసం ప్రారంభించే ముందు సెహ్రీ, ఇఫ్తార్ నిర్వహిస్తారు. ముస్లింలు ఈ నెల అంతా ఉపవాసం ఉంటారు. ఇందులో సూర్యోదయానికి ముందు సెహ్రీని, సాయంత్రం ఇఫ్తార్ తింటారు. సెహ్రీ సమయంలో పొరపాటున కూడా ఈ పదార్థాలు తినవద్దని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. **అవేంటో** తెలుసుకుందాం. సెహ్రీ సమయంలో మీరు తృణధాన్యాల అల్పాహారం తినకుండా ఉండాలి. శరీరానికి కావాల్సిన దానికంటే చాలా ఎక్కువ షుగర్ ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీ రక్తంలో చక్కెర వేగంగా పెరుగుతుంది. ఇది మంచిది కాదు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చికెన్ ఫ్రై, సమోసా, పకోడాలు లేదా చిప్స్ మీకు రుచికరంగా అనిపించవచ్చు, కానీ అవి ఉపవాస సమయంలో మీకు సమస్యగా మారవచ్చు. దీని వల్ల కడుపు ఉబ్బరం, అజీర్తి, ఎసిడిటీ వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అటువంటి పరిస్థితిలో సెహ్రీ సమయంలో వీటిని కూడా తినడం మానుకోండి. సెహ్రీ సమయంలో మీరు శీతల పానీయాలు, సోడా వంటి ప్రమాదకరమైన పానీయాలను తీసుకోకూడదు. అవి అధిక చక్కెరను కలిగి ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచుతాయి. అంతేకాకుండా, వీటిని తాగడం ద్వారా రోజంతా ఆకలి, ఇతర కోరికలను ఎదుర్కోవలసి ఉంటుంది. సెహ్రీ సమయంలో పిజ్జా, బర్గర్, చీజ్ మొదలైన కొవ్వు పదార్థాలు కూడా తినకూడదు. ఇది అజీర్ణానికి కారణమవుతుంది. జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది కాబట్టి, మీరు రోజంతా అసౌకర్యంగా ఉండవచ్చు. ఉపవాస సమయంలో భగవంతుడిని ఆరాధించడంలో కూడా ఇది ఆటంకంగా మారుతుంది. మీరు స్పైసీ ఫుడ్‌ను ఎంతగా ఇష్టపడినా, సెహ్రీ సమయంలో అలాంటి ఆహారాన్ని తినడం వల్ల మీ కడుపు, ఛాతీలో మంట వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల లైట్ ఫుడ్‌ను తీసుకోవడం మంచిది. సెహ్రీ సమయంలో మీరు కెఫీన్ ఉన్న వస్తువులను కూడా తీసుకోకూడదు. ఇది శరీరంలో నిర్జలీకరణానికి కారణమవుతుంది. మీరు రోజంతా దాహంతో బాధపడవచ్చు. మీరు టీ లేదా కాఫీని ఎక్కువగా తీసుకుంటే అవి మీ శరీరం నుంచి నీటిని పీల్చుకుంటాయి.

# 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ విధిగా ఓటు నమోదు చేసుకోవాలి




తరంగాలు/మరిపెడా: మరిపెడా మండలంలో ఓటరు చైతన్య ర్యాలీ నిర్వహించారు .ఓటరు నమోదు చైతన్య ర్యాలీని నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం మరిపెడా లో శ్రీ సాయి శృతి కాలేజీ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్వో సురేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారందరూ విధిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు అందరి బాధ్యతగా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం అధికారి చింతల అన్వేష్, గ్రామస్తులు ,వీఆర్వోలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భట్టిని కింద కూర్చోబెట్టారు

(మొదటి తరువాయి)

**నాయకుల** దగ్గర ఒక ఎస్సీ బిడ్డను క్రింద కూర్చోబెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సతీమణినిపైన కూర్చోబెట్టి బీసీ బిడ్డ అయిన కొండా సురేఖను కింద కూర్చోబెట్టారన్నారు. దేవుడి దగ్గరే ఇంత అవమానం జరిగితే దళిత జాతి ఎక్కడ చెప్పుకోవాలి?... ఎవరికి చెప్పుకోవాలని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైనా భట్టి విక్రమార్కనే అవమానించారన్నారు. 4 యేండ్ల స్వాతంత్ర భారతంలో దళితులకు కాంగ్రెస్ పార్టీలో అవమానం జరుగుతుందన్నారు. యావత్ దళిత జాతిని ఈరోజు అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి భట్టి విక్రమార్క ఫోటో పక్కన పెడుతున్నారని.... ప్రభుత్వ యాడ్స్‌లో డిప్యూటీ సీఎం ఫోటోను పక్కన పెట్టారన్నారు. జరిగిన ఘటనపై నయా దేశ్ ముఖ్ సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విసునూరి రామచంద్ర రెడ్డి లాంటి వాడు రేవంత్ రెడ్డి అని... భట్టి విక్రమార్కకు జరిగిన అవమానంపై కాంగ్రెస్ పార్టీ హైకామండ్ స్పందించాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటన జరగకుండా చూడాలని బాల్క సుమన్ డిమాండ్ చేశారు

# ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడించాల్సిందే

(మొదటి తరువాయి)

పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం సోమవారం విచారణ జరిపింది. రాజకీయ పార్టీలకు రహస్యంగా నిధులు అందించడానికి వీలు కల్పించే ఎన్నికల బాండ్ల పథకాన్ని గత నెల 15న సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. వాటి ద్వారా పార్టీలకు అందిన సొమ్ము, ఇచ్చిన దాతల వివరాలను ఈ నెల 6లోగా ఎన్నికల సంఘానికి అందించాలని నాడు ఎస్‌బీఐని ధర్మాసనం ఆదేశించింది. ఈ క్రమంలో మరింత గడువు కావాలంటూ ఎస్‌బీఐ సుప్రీంను ఆశ్రయించింది. దాతలు, గ్రహీతల వివరాలను వేర్వేరుగా భద్రపర్చామని, వాటిని మ్యాచ్ చేసి వివరాలను ఇచ్చేందుకు మరింత సమయం కావాలని బ్యాంకు తరఫు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తాజాగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎస్‌బీఐ తీరుపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. 'గత నెల ఇచ్చిన తీర్పు ప్రకారం విరాళాల వివరాలు వెల్లడించాలని మేం

ఆదేశించాం. మీరు ఇలా అదనపు సమయం కోరుతూ మా దగ్గరకు రావడం చాలా తీవ్రమైన విషయం. మా తీర్పు స్పష్టంగా ఉంది. ఏ దాత నుంచి ఏ గ్రహీత ఎంత తీసుకున్నారన్న వివరాలను మ్యాచ్ చేసి మేం చెప్పమనలేదు. ఎన్ని బాండ్లను జారీ చేశారన్న వివరాలను ఉన్నది ఉన్నట్లుగా ఈసీకి ఇవ్వమని ఆదేశించాం. గత 26 రోజులుగా దీనిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు. ఆ సమాచారమేదీ మీరు చెప్పలేదు. మార్చి 12 సాయంత్రం పనిగంటలు ముగిసేలోగా దాతల వివరాలను మీరు ఈసీకి అందజేయాల్సిందే' అని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అనంతరం ఆ వివరాలను బహిర్గతపర్చాలని ఈసీకి సూచించింది. బాండ్ల వివరాలు తెలియజేసేందుకు తాము మరింత సమయం ఇవ్వాలని ఎస్బీఐ తరఫున హరీష్ సాల్వే వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ డివై చంద్రచూడ్‌తో కూడిన ధర్మాసనం తిరస్కరించింది. రేపు ఈసీకి సమర్పించాలని, 15వ తేదీ లోపు సాయంత్రం 5 గంటల్లోపు ఎన్నికల సంఘం వెబ్ సైట్‌లో వివరాలు అప్ లోడ్ చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.ఎస్బీఐ బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఎస్బీఐకి చెంప పెట్టు లాంటిదని సీనియర్ అడ్వకేట్ ప్రశాంత్ భూషణ్ అభిప్రాయ పడ్డారు. కోర్టు ఉత్తర్వులకు సంబంధించి ఎస్బీఐ చైర్మన్ అఫిడవిట్ ÷ల్ చేయాలని కోరారు. కోర్టు ఉత్తర్వులు పాటించకకుంటే ధిక్కరణ చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. 2019 ఏప్రిల్ 12వ తేదీతో ఉన్న ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఎస్బీఐ తెలియజేయాల్సి ఉంది. ఎలక్టోరల్ బాండ్ కొనుగోలు చేసిన తేదీ, పేరు, బాండ్ విలువ, బాండ్ రిడీమ్ చేసుకున్న పార్టీ వివరాలు, తేదీ వెల్లడించాల్సి ఉంది. అందుకోసం ఎస్బీఐ సమయం కోరగా, సుప్రీం కోర్టు నిరాకరించింది

# బ్రిటన్ యువరాణి

## ఫొటో విడుదల

(మొదటి తరువాయి)



**నెట్టిజన్లు** అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఫొటో ఎడిట్ చేసి విడుదల చేశారంటూ కామెంట్లు చేస్తున్నారు. దీంతో ఆమె ఆరోగ్యం గురించి మరోసారి చర్చ మొదలైంది. కేట్ ఆరోగ్యం గురించి గత కొన్ని రోజులుగా అనేక వదంతులు వినిపించాయి. ఆమె శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో వెల్లడించింది. అప్పటి నుంచి ఆమె బాహ్య ప్రపంచానికి ఎక్కడా కన్పించకపోవడంతో అనేక ఊహాగానాలు మొదలయ్యాయి. దీంతో ఆమె కోమాలోకి వెళ్లి ఉండొచ్చని ప్రచారం జరిగింది. ఆదివారం బ్రిటన్‌లో మదర్స్ డే పురస్కరించుకుని కెన్సింగ్టన్ ప్యాలెస్ ఓ ఫొటో విడుదల చేసింది. అందులో కేట్ తన ముగ్గురు పిల్లలతో కలిసి కన్పించారు. గత రెండు నెలలుగా మద్దతుగా నిలిచిన వారికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆ ఫొటోను తన భర్త, ప్రిన్స్ ఆఫ్ వేల్స్ విలియం తీసినట్లు ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు.అయితే ఆ ఫొటోపై కొద్ది గంటల్లోనే నెట్టింట చర్చ మొదలైంది. రాజకుటుంబం విడుదల చేసిన ఫొటో ఎడిట్ అయి ఉంటుందని కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు అనుమానం వ్యక్తం చేశాయి. ఫొటోలో కేట్ కుమార్తె ఎడమ చేయి సరైన అలైన్‌మెంట్‌లో లేకపోవడంతో అది నిజమైంది కాకపోవచ్చని అనుమానాలు వ్యక్తం చేసింది. ఇక కేట్ చేతికి ఎంగేజ్‌మెంట్ రింగ్ లేకపోవడం కూడా ఈ అనుమానాలను మరింత బలపరిచాయి. అయితే దీనిపై స్పందించేందుకు కెన్సింగ్టన్ ప్యాలెస్ నిరాకరించినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. ఇకపోతే కేట్‌కు శస్త్రచికిత్స జరిగితే మూడ్రోజుల్లోనే తిరిగి కోలుకోవచ్చు. కానీ ఇన్ని రోజుల్లో బాహ్య ప్రపంచానికి కనిపించకుండా ఎందుకుంటారు? అంటే ఏదో జరిగిందని నెటిజన్లు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ఆమె సమాచారాన్ని గోప్యంగా ఉంచాలనుకుంటున్నట్లు అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఆమె ఇంకా ఏదో పెద్ద రోగంతో బాధపడుతున్నట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. అసలేం జరిగిందో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని నెటిజన్లు కోరుతున్నారు.

# స్పోర్ట్స్

## సచిన్, పాంటింగ్ రికార్డులు బ్రేక్ చేసి వెళ్లిన ఇంగ్లండ్ స్టార్ ప్లేయర్



ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను టీమిండియా 4-1 తేడాతో కైవసం చేసుకుంది. ధర్మశాలలో భారత్‌తో జరిగిన 5వ టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఓడిపోయినా.. జో రూట్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన చేశాడు. ఈ మ్యాచ్‌లో 2వ ఇన్నింగ్స్‌లో రూట్ బాధ్యతాయుతంగా ఆడి 84 పరుగులు చేశాడు. ఈ హాఫ్ సెంచరీతో జో రూట్ భారత్‌పై ప్రత్యేక రికార్డును లిఖించాడు. ధర్మశాలలో భారత్‌తో జరిగిన 5వ టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఓడిపోయినా.. జో రూట్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన చేశాడు. ఈ మ్యాచ్‌లో 2వ ఇన్నింగ్స్‌లో రూట్ బాధ్యతాయుతంగా ఆడి 84 పరుగులు చేశాడు. ఈ హాఫ్ సెంచరీతో జో రూట్ భారత్‌పై ప్రత్యేక రికార్డును లిఖించాడు. అది కూడా ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టడం విశేషం.ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ భారత్‌పై టెస్టు క్రికెట్‌లో అత్యధిక 50o స్కోర్‌లు చేసిన రికార్డును కలిగి ఉన్నాడు. టీమ్ ఇండియాపై 29 టెస్టు మ్యాచ్‌లు ఆడిన పాంటింగ్ 20 సార్లు 50o పరుగులు చేశాడు.ఇప్పుడు జో రూట్ 21వ సారి 50o పరుగులు చేసి భారత్‌పై కొత్త చరిత్ర సృష్టించాడు. టీమిండియాపై 30 మ్యాచ్‌లు ఆడిన రూట్ 10 సెంచరీలు, 11 అర్ధ సెంచరీలు సాధించాడు. దీని ద్వారా 50o 21 సార్లు స్కోర్ చేసి రికార్డు సృష్టించాడు.దీంతో పాటు ఈ సిరీస్‌తో భారత్-ఇంగ్లండ్ మధ్య జరిగిన టెస్టులో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కూడా జో రూట్ రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు సచిన్ టెండూల్కర్ పేరిట ఉండేది. సచిన్ 32 టెస్టు మ్యాచ్‌ల్లో మొత్తం 2535 పరుగులు చేశాడు. ఇప్పుడు జో రూట్ 30 టెస్టు మ్యాచ్‌ల్లో మొత్తం 2846 పరుగులు చేసి కొత్త చరిత్ర సృష్టించాడు. దీంతో ఇండో-ఇంగ్లండ్ టెస్టులో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు.

## మూడోసారైనా
# రోహిత్ సేన ఛాంపియన్‌గా మారేనా?

భారత్, ఆస్ట్రేలియా మధ్యే డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్

క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా మూడు వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. ఈ విజయంతో ఆస్ట్రేలియా 2 టెస్టుల సిరీస్‌లో ఆతిథ్య జట్టును పూర్తిగా తుడిచిపెట్టేసింది. ఆస్ట్రేలియా విజయం తర్వాత, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 సైకిల్‌లో కీలక మార్పు వచ్చింది. న్యూజిలాండ్‌ను క్లీన్ స్వీప్ చేయడంతో ఆస్ట్రేలియా లాభపడింది. ఇప్పుడు కంగారూ జట్టు రెండో స్థానానికి వచ్చింది. అదే సమయంలో భారత్ అగ్రస్థానంలో ఉంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ ఇప్పుడు మూడో స్థానంలో ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే, తదుపరి ఫైనల్ మ్యాచ్ టాప్ రెండు జట్ల మధ్య అంటే భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్నట్లు తెలుస్తోంది. చివరి ఫైనల్ కూడా భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరిగిందని, అందులో టీమ్ ఇండియా ఓటమిని ఎదుర్కోవలసి వచ్చిన సంగతి తెలిసిందే. అదే సమయంలో 2021లో జరిగిన డబ్ల్యూటీసీ తొలి ఫైనల్‌లో న్యూజిలాండ్ చేతిలో భారత్ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ప్రస్తుత %ఔజ% సైకిల్ ఫైనల్ జూన్ 2025లో లార్డ్స్‌లో జరగనుంది. ఆస్ట్రేలియా ఇప్పుడు రెండో స్థానానికి చేరుకుంది. ఆ జట్టుకు 62.50 శాతం పాయింట్లు ఉన్నాయి. ఆస్ట్రేలియా ఇప్పటి వరకు 12 టెస్టులు ఆడింది. ఇందులో 8 విజయాలు, మూడు ఓటములు ఉన్నాయి. 1 మ్యాచ్ డ్రా అయింది. వివిధ కారణాలతో ఆస్ట్రేలియా 10 పాయింట్లను తగ్గించింది. దీని ఆధారంగా ప్రస్తుతం 62.50 శాతం పాయింట్లతో నిలిచింది. 9 టెస్టుల్లో భారత్ 6 గెలిచి, 2 ఓడిపోయి, ఒక మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. భారత్‌కు కూడా రెండు పాయింట్లు తగ్గాయి. ప్రస్తుతం భారత్‌కు 74 పాయింట్లు ఉన్నాయి. కాగా, పాయింట్ల శాతం 68.51లుగా నిలిచింది. మూడో ర్యాంక్‌లో ఉన్న న్యూజిలాండ్ ఇప్పటి వరకు 6 టెస్టులు ఆడింది. మూడు గెలిచి, 3 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీంతో కివీస్ జట్టుకు 50 శాతం



పాయింట్లు ఉన్నాయి. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో, ఒక జట్టు టెస్టులో గెలిస్తే 12 పాయింట్లు, టై అయితే 6 పాయింట్లు, డ్రా అయితే 4 పాయింట్లు పొందుతారు. ప్రతి జట్టు సైకిల్‌లో వేర్వేరు సంఖ్యలో టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతుంది. ఇటువంటి పరిస్థితిలో, పాయింట్ల ఆధారంగా ర్యాంకింగ్ నిర్ణయించబడుతుంది. స్లో ఓవర్ రేట్ కారణంగా పాయింట్లో కోత పడనుంది. ఈ కారణంగా మూడు టెస్టులు గెలిచినా ఇంగ్లండ్ 21 పాయింట్లు మాత్రమే కలిగి ఉంది. ఆ జట్టుకు మొత్తం 19 పాయింట్లు కోత పడ్డాయి. రాబోయే కొద్ది నెలలపాటు భారత్ అగ్రస్థానంలో కొనసాగవచ్చు. బంగ్లాదేశ్-శ్రీలంక సిరీస్ తర్వాత కొన్ని రోజుల పాటు టెస్టు సిరీస్ జరగనుంది. ఈ సైకిల్‌లో భారత్ ఇంకా మూడు టెస్టుల సిరీస్‌లు ఆడాల్సి ఉంది. వీటిలో రెండు స్వదేశంలో, ఒకటి ఆస్ట్రేలియాలో ఆడాల్సి ఉంది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్ తర్వాత, అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో భారత్




3 మ్యాచ్‌ల సిరీస్ ఆడాల్సి ఉంది. ఆ తర్వాత ఆస్ట్రేలియా టూర్‌లో 5 టెస్టులు ఆడాల్సి ఉంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు రెండో స్థానంలో ఉంది. కాగా, ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో మరో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ ఏడాది చివర్లో భారత్‌తో 5 టెస్టుల సిరీస్‌కు ఆస్ట్రేలియా ఆతిథ్యం ఇవ్వనుంది. గతసారి ఈ టెస్టు సిరీస్ ద్వారా ఫైనల్‌కు చేరిన రెండు జట్లను ఖరారు చేయగా, ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే ఈసారి కూడా ఫైనల్‌ను ఈ సిరీస్‌లోనే ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది.

## సీఎస్‌కే సారథిగా రోహిత్ శర్మ!!
## షాకింగ్ న్యూస్ చెప్పిన చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ప్లేయర్

ఇండియన్ ప్రీమియర్ లీగ్సీజన్ 17 మార్చి 22 నుంచి ప్రారంభమవుతుంది. ఈసారి ఐపీఎల్ తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడుతున్నాయి. ధోనీకి ఇదే చివరి ఐపీఎల్ అని కూడా వినిపిస్తున్నాయి. దీన్ని బట్టి రోహిత్ శర్మ వచ్చే ఏడాది సీఎస్‌కే ఆడతాడా అనే ప్రశ్న తలెత్తింది. ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మచెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా ఉండబోతున్నారా? ఇలాంటి ప్రశ్నకు ప్రధాన కారణం మాజీ ఆటగాడు అంబటి రాయుడు చేసిన ప్రకటనే. ఎందుకంటే ముంబై ఇండియన్స్ జట్టు కెప్టెన్సీ నుంచి తప్పుకున్న హిట్‌మ్యాన్ ఈ ఐపీఎల్‌లో బ్యాటర్‌గా మాత్రమే ఆడబోతున్నాడు. అయితే వచ్చే ఏడాది రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ తరపున ఆడడం చూడొచ్చు. మెగా వేలం 2025లో జరగనున్నందున, ఈ సమయంలో హిట్‌మ్యాన్ యాక్షన్‌లో కనిపించే అవకాశం ఉంది. అందుకే వేలంలో కనిపించే రోహిత్ శర్మను చెన్నై సూపర్ కింగ్స్ కొనుగోలు చేయాలనే కోరికను అంబటి రాయుడు వ్యక్తం చేశాడు.ఓ ప్రైవేట్ ఛానెల్‌తో మాట్లాడిన అంబటి రాయుడు రోహిత్ శర్మ మరో ఐదేళ్ల పాటు ఐపీఎల్ ఆడతాడని అభిప్రాయపడ్డాడు. అతను నాయకుడిగా కొనసాగాలనుకుంటే, చాలా మంది ఫ్రాంఛైజీలు అతనిని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉంటారు.2025లో



రోహిత్ శర్మ చెన్నై తరపున ఆడాలని నేను కోరుకుంటున్నాను. ఎంఎస్ ధోని రిటైరైతే చెన్నై సూపర్ కింగ్స్‌ను రోహిత్ శర్మ నడిపించవచ్చు. అందుకే హిట్‌మ్యాన్ సీఎస్‌కే జట్టుకు కెప్టెన్‌గా రావాలని చూస్తున్నానని అంబటి రాయుడు చెప్పుకొచ్చాడు. దీని ప్రకారం, 2025 మెగా వేలంలో రోహిత్ శర్మ కనిపిస్తే, చెన్నై సూపర్ కింగ్స్ అతన్ని కొనుగోలు చేస్తుందో లేదో చూడాలి. ముంబై ఇండియన్స్ జట్టుకు సక్సెస్ ఫుల్ కెప్టెన్ గా కొనసాగుతున్న రోహిత్ శర్మ ఈసారి హార్దిక్ పాండ్యా సారథ్యంలో ఆడడం విశేషం.

## విరాట్ కోహ్లీ ఆర్సీబీతో 16 సంవత్సరాలు పూర్తి

విరాట్ కోహ్లీఆర్సీబీతో 16 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాడు. 2008 రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో చేరిన విరాట్ కోహ్లీ.. అప్పటి నుంచి వారితోనే కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు లీగ్ లోని ప్రతి సీజన్ లో ఒక ఫ్రాంఛైజీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు. విరాట్ కోహ్లీ మొదటగా రూ.12 లక్షలకు ఆర్సీబీలో చేరాడు. ఐపీఎల్ 2008 డ్రాఫ్ట్ లో విరాట్ కోహ్లీ రూ.12 లక్షలకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో చేరాడు. విరాట్ కోహ్లీ 2008 నుండి 2010 వరకు ప్రతి సంవత్సరం రూ.12 లక్షలు సంపాదించాడు. అతను 2008లో క్యాప్డ్ ప్లేయర్ గా మారాడు. దీంతో అతని స్థాయి ఒక్కసారిగా పెరిగిపోయింది. అయితే ఐపీఎల్ ప్రారంభంలో కోహ్లీ చాలా కష్టపడ్డాడు. ఐపీఎల్ 2010 తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వారి జట్టులో కొన్ని మార్పులు చేసింది. కేవలం కోహ్లీని మాత్రమే ఉంచుకుంది. అంతేకాకుండా.. కోహ్లీకి భారీ పారితోషికాన్ని కూడా అందించింది. అతని జీతం అప్పుడు రూ.8.28 కోట్లకు పెరిగింది.విరాట్ కోహ్లీ 2011 నుండి 2013 వరకు ప్రతి సంవత్సరం రూ.8.28 కోట్లు సంపాదించాడు. 2014లో మెగావేలం జరిగింది. ఐపీఎల్ ఏడవ ఎడిషన్ కు ముందు కోహ్లీ మరో వేతన పెంపును అందుకున్నాడు. ఐపీఎల్ 2014 మెగా వేలానికి ముందు ఆర్సీబీ రిటైన్ చేసిన ముగ్గురు ఆటగాళ్లలో విరాట్ కోహ్లీ కూడా ఉన్నాడు. తర్వాత నాలుగు సీజన్లలో రూ.12.5 కోట్ల వేతనం పొందాడు. ఆర్సీబీ ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్ లను కూడా రిటైన్ చేసుకుంది. ఐపీఎల్ లో అత్యధిక పారితోషికం



తీసుకునే ఆటగాడిగా విరాట్ కోహ్లీ నిలిచాడు. ఆర్సీబీ అతనిని రూ. 17 కోట్లకు రిటైన్ చేయడంతో చరిత్రలో అత్యధిక పారితోషికం పొందిన ఆటగాడిగా నిలిచాడు. అత్యధిక రిటెన్షన్ ధర కంటే 2 కోట్లు ఎక్కువ. విరాట్ కోహ్లీ తర్వాత నాలుగు సంవత్సరాల పాటు చార్టులను పాలించాడు. ఐపీఎల్ 2018 నుండి 2021 వరకు ప్రతి సంవత్సరం రూ.17 కోట్లు సంపాదించాడు. ఐపీఎల్ 2021 తర్వాత అతను ఆర్సీబీ కెప్టెన్ గా కూడా బాధ్యతలు నిర్వర్తించాడు. కోహ్లీ 2013 నుంచి 2021 వరకు పూర్తిగా కెప్టెన్ గా ఉన్నాడు. ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు విరాట్ కోహ్లీని ఆర్సీబీ తన వద్ద ఉంచుకున్న తర్వాత.. అతని జీతం రూ. 17 కోట్ల నుంచి రూ. 15 కోట్లకు పడిపోయింది. అయినప్పటికీ

## ఎంఎస్ ధోనీని తలపించిన బంగ్లా కీపర్

టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అత్యుత్తమ ఫినిషర్, విజయవంతమైన కెప్టెన్ మాత్రమే కాదు.. బెస్ట్ వికెట్ కీపర్ కూడా. రెప్పపాటులో స్టంపౌట్ చేయడం మహీ ప్రత్యేకత. ఒక్కోసారి ఫీల్డర్లు విసిరే బంతులను అందుకుని.. వికెట్లను చూడకుండానే బెయిల్స్ పడేసి రనౌట్ చేస్తుంటాడు. నో-లుక్ రనౌట్ చేయడం మహీ వల్లనే సాధ్యం. ఇలా ఎందరో ట్రై చేసి.. విఫలమైన సందర్భాలు ఉన్నాయి. అయితే తాజాగా బంగ్లాదేశ్ వికెట్ కీపర్ లిటన్ దాస్.. ఎంఎస్





ధోనీని తలపించాడు. తాజాగా శ్రీలంక, బంగ్లాదేశ్ జట్ల మధ్య సిల్హెట్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మూడో టీ20 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచులో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 20 ఓవర్లలో 7 వికెట్లకు 174 రన్స్ చేసింది. ఇన్నింగ్స్ చివరి బంతిని ముస్తాఫిజుర్ రెహమాన్ వేయగా.. షనక లాంగాన్ మీదుగా షాట్ ఆడాడు. సింగిల్ తీసిన షనక.. డబుల్స్‌కు ప్రయత్నించాడు. బంగ్లా ఫీల్డర్ రిషద్ హొస్సేన్ బంతిని అందుకొని కీపర్ లిటన్ దాస్‌కు విసిరాడు. బంతిని అందుకున్న దాస్.. వికెట్లను చూడకుండానే వెనక నుంచి బెయిల్స్‌ను పడగొట్టాడు. దాంతో షనక రానౌట్ అయ్యాడు.లిటన్ దాస్ అద్భుత కీపింగ్ స్కిల్స్ చూసి మైదానంలోని ఆటగాళ్లు మాత్రమే కాదు.. ప్రేక్షకులు కూడా షాక్ అయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోకి లైకుల, కామెంట్ల వర్షం కురుస్తోంది. 'లిటన్ దాస్ సూపర్', 'లిటన్ దాస్ గ్రేట్ వర్క్', 'ఎంఎస్ ధోనీని తలపించావ్' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. 2016లో రాస్ టేలర్‌ను మహీ నో-లుక్ రనౌట్ చేశాడు. ఇక ఈ మ్యాచులో శ్రీలంక 28 పరుగుల తేడాతో గెలిచింది. ఛేదనలో బంగ్లాదేశ్ 19.4 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463



## ఆస్కార్ వేదికపై ఆర్ఆర్ఆర్ మరోమారు మెరుపులు

రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'ఆర్ఆర్ఆర్' ఈ ఏడాది ఆస్కార్ వేదికపైన మరోసారి మెరిసింది. లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్ వేదికగా ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం వేడుకగా జరిగింది. ఇందులో మరోసారి 'ఆర్ఆర్ఆర్' దృశ్యాలు కనిపించాయి. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా 'ఆర్ఆర్ఆర్' హ్యాష్‌ట్యాగ్ ఎక్స్‌లో ట్రెండింగ్‌లోకి వచ్చింది.

గతేడాది బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో 'నాటునాటు' పాట ఆస్కార్‌ను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కోట్ల మంది భారతీయుల కలను నిజం చేసిన ఆ పాటలోని స్టెప్స్ తాజాగా జరిగిన ఆస్కార్ ప్రదానోత్సవంలోనూ కనిపించాయి. ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో అవార్డును ప్రకటించే క్రమంలో తెరపై 'నాటునాటు' పాటను ప్రదర్శించారు. అలాగే ఇప్పటి వరకు సినిమాల్లో వచ్చిన బెస్ట్ స్టంట్స్‌కు సంబంధించిన ఓ ప్రత్యేక వీడియోను ఈ ప్రతిష్ఠాత్మక వేదికపై చూపించారు. ఇందులోనూ 'ఆర్ఆర్ఆర్'లోని రెండు యాక్షన్ షాట్స్‌ను చూపడం విశేషం. దీనికి సంబంధించిన వీడియోలను 'ఆర్ఆర్ఆర్' తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. దీంతో సినీప్రియులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'ప్రపంచం ఇంకా నాటునాటు ఫీవర్ నుంచి బయటకు రాలేకపోతోంది' అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ ఏడాది బెస్ట్ ఒరిజినల్ సాంగ్ అవార్డు 'బార్బీ' చిత్రంలోని 'వాట్ వాస్ ఐ మేడ్ ఫర్' అనే పాటకు వచ్చింది. ఈసారి ఆస్కార్‌లో క్రిస్టఫర్ నోలన్ తెరకెక్కించిన బయోగ్రాఫికల్ థ్రిల్లర్ 'ఓపెన్‌హైమర్' హవా కొనసాగింది. ఉత్తమ చిత్రంతో సహా మొత్తం ఏడు కేటగిరీల్లో అవార్డులను సొంతం చేసుకుంది



## రహస్యతో కిరణ్ అబ్బవరం ప్రేమ త్వరలోనే పెళ్లిపీటలు ఎక్కబోతున్నట్లు వెల్లడి

టాలీవుడ్ లో ఇంకో యువ నటుడు పెళ్లి పీటలు ఎక్కబోతున్నాడు. తనదైన శైలిలో, యాసతో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్న యువ నటుడు కిరణ్ అబ్బవరం ఇప్పుడు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టబోతున్నారు. 'రాజావారు రాణిగారు' సినిమాతో తెలుగులో నటుడిగా ఆరంగేట్రం చేసిన కిరణ్ ఇప్పుడు అదే సినిమాలో కథానాయికగా చేసిన రహస్యని వివాహం చేసుకోబోతున్నాడు. ఈ విషయాన్నీ అయన అధికారికంగా ప్రకటించారు. తన పక్కన కథానాయికగా చేసిన సహచర నటిని కిరణ్ అబ్బవరం పెళ్లిచేసుకోబోతున్నారని ప్రకటించారు. వీరిద్దరూ ఆ సినిమా విడుదలైన దగ్గర నుంచి ప్రేమలో వున్నట్టుగా తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా ఇద్దరూ ఇక వివాహ బంధంలోకి అడుగు పెట్టాలని అనుకున్నారని, అందుకు తమ కుటుంబంలోని పెద్దల అనుమతి తీసుకున్నారని తెలిసింది. కిరణ్ అబ్బవరం, రహస్య గత ఐదేళ్లుగా ప్రేమించుకుని, రిలేషన్ షిప్ లో ఉంటున్నారు అని ఈ ప్రకటనలో తెలిపారు. ఈ వారమే ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో వీరి నిశ్చితార్థం జరగనుంది అని తెలిపారు. తన జీవితాన్ని ఎప్పుడూ ప్రైవేట్ గా ఉంచుకుంటారు కిరణ్ అబ్బవరం. తన వ్యక్తిగత విషయాలు బయటకు ఫోకస్ కానివ్వరు.ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యుల సమక్షంలో సింపుల్ గా, ప్రైవేట్ గా ఈ నిశ్చితార్థ కార్యక్రమం జరగనుంది. ఈ నిశ్చితార్థం, పెళ్లికి సంబంధించిన తేదీలు, ఇతర వివరాలు త్వరలో కిరణ్ అబ్బవరం తరపున అతని టీమ్ వెల్లడించనుంది. కెరీర్ పరంగా చూస్తే కిరణ్ అబ్బవరం ప్రస్తుతం 'దిల్ రూబా' సినిమాతో పాటు 1970వ దశకం నేపథ్యంతో సాగే ఓ పీరియాడిక్ మూవీ చేస్తున్నారు. ఈ చిత్రాల పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తారు.



## సలార్ 2 షూటింగ్ త్వరలోనే

ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్-1: సీజ్ ఫైర్'. గతేడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల వర్షం కురిపించింది. దీంతో దీని రెండోభాగం కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. తాజాగా నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దీనిపై అప్‌డేట్ ఇచ్చారు. 'నేను ప్రభాస్ మంచి స్నేహితులం. ఎప్పుడూ ఒకరితో ఒకరం మాట్లాడుకుంటూ టచ్‌లో ఉంటాం. సలార్ రెండో భాగం షూటింగ్ అతి త్వరలోనే ప్రారభం కానుంది' అని చెప్పారు. ఇటీవల నటుడు బాబీసింహా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సలార్ పార్ట్2 కథ సిద్ధంగా ఉందని.. ఏప్రిల్‌లో చిత్రీకరణను ప్రారంభించాలని భావిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది దీని విడుదలకు ఎ÷-లాన్ చేసినట్లు తెలిపారు. దీంతో వచ్చే నెలలో సలార్ సెట్స్ పైకి వెళ్లడం ఖాయమంటున్నారు అభిమానులు. పార్ట్ 2ను 'శౌర్యాంగ పర్వం' పేరుతో రూపొందించనున్నారు. ఎన్నో ప్రశ్నలతో మొదటి భాగాన్ని ముగించిన ప్రశాంత్ నీల్.. రెండో పార్ట్‌లో వాటికి ఎలాంటి సమాధానాలు చెబుతారో అని ప్రేక్షకులు ఈ సీక్వెల్ కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ'లో నటిస్తున్నారు. దీని చిత్రీకరణ తుది భాగానికి చేరుకుంది. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం వేసవి కానుకగా మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీనితో పాటు మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' లోనూ ప్రభాస్ నటిస్తోన్నారు. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది.



## పుష్ప-2 సినిమా కోసం విశాఖకు అల్లు అర్జున్ భారీగా తరలివచ్చి స్వాగతించిన అభిమానులు

అల్లు అర్జున్ 'పుష్ప 2' సినిమా షూటింగ్ కోసం విశాఖపట్నం వెళ్లారు. ఇప్పుడు ఈ రెండో పార్టు ఆగస్టు 15న విడుదలవుతోంది. అందుకోసం షూటింగ్ కూడా త్వరితగతిని పూర్తి చెయ్యడానికి చూస్తున్నారు. ఈ సినిమాకి దర్శకుడు సుకుమార్, నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్. ఇప్పుడు ఈ సినిమా షూటింగ్ కోసమని విశాఖపట్నం వెళ్లిన అల్లు అర్జున్ కి విశాఖ విమానాశ్రయంలో అయన అభిమానులు ఘన స్వాగతం పలికారు. అతను హైదరాబాదు నుండి విశాఖపట్నం బయలుదేరగానే విశాఖ విమానాశ్రయానికి పెద్ద ఎత్తున అల్లు అర్జున్ అభిమానులు చేరుకున్నారు. విమానాశ్రయం నుండి బయటకి వచ్చిన అర్జున్ అభిమానులకి అభివాదం చేస్తూనే ఇక తాను బస చేసిన హోటల్ వరకు వెళ్లారు. అల్లు అర్జున్ కూడా ఇంతమంది అభిమానులు వస్తారని ముందుగా ఊహించి వుండరు. మామూలుగా సినిమా నటులు హైదరాబాదు నుండి బయట ప్రదేశాలకి వెళ్ళినప్పుడు విమానాశ్రయం దగ్గర కొంతమంది అభిమానులు ఉంటూ వుంటారు. కానీ అర్జున్ విషయంలో అలా కాకుండా కొన్ని వేలమంది అభిమానులు విమానాశ్రయానికి రావటంతో పాటు, తన అభిమాన నటుడు వాహనం ముందు కొన్ని వందల మోటారు సైకిళ్లతో ప్రయాణం చేస్తూ పూల వర్షం కురిపించారు. అల్లు అర్జున్ కి ఇప్పుడు ఎంత క్రేజ్ వుంది అనేది తెలుస్తోంది. సుకుమార్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్ అసోసియేట్‌తో మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తుంది. ఈ చిత్రం తాజా షెడ్యూల్ ఈ రోజు నుంచి వైజాగ్‌లో ప్రారంభమైంది. అభిమానులు ఆప్యాయతను చూసి ఐకాన్‌స్టార్ ఫిదా అయిపోయారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**